తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 316 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | శుక్రవారం 29.05.2026 | పేజీలు : 12 | వెల : 6/-


# ఎన్టీఆర్ పెట్టిన భిక్షతోనే కేసీఆర్ నాయకుడయ్యారు

.. సీఎం రేవంత్

- ఎన్టీఆర్ నీడన బతికిన కేసీఆర్.. ఆయన్నే తక్కువ చేయడం సమంజసమా?:
- హైదరాబాద్ నడిబొడ్డున ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ జీవితంలో మధుర జ్ఞాపకమన్న ముఖ్యమంత్రి



విజేత, హైదరాబాద్ : ఎన్టీఆర్ నీడన బతికి, ఆయన ఆశీర్వాదంతోనే రాజకీయాల్లో ఎదిగిన కేసీఆర్.. ఇప్పుడు ఆయన్నే తక్కువ చేసి మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దేశం గర్వించ దగిన గొప్ప నేత ఎన్టీఆర్ అని, ఆయన ఆశీర్వాదం లేకుండా ఎంతోమంది పాలితులు పాలకులు కాలేరని స్పష్టం చేశారు. అమీర్‌పేట మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం రేవంత్ మాట్లాడుతూ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయి ఉండి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎలా ఆవిష్కరిస్తారని కొందరు అడుగుతున్నారని, కులమతాలు, ప్రాంతాలకు అతీతుడైన ఆ మహనీయుడి విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ఆవిష్కరించడం ...

2

## మాట నిలబెట్టుకునే దమ్ముందా?

పొంగులేటికి కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్!

### 20 లక్షల గృహప్రవేశాలు చేయించాకే ఓట్లడగాలి

### ఇళ్ల కూల్చివేతలపై శ్వేతపత్రం ఇవ్వాలి



విజేత, హైదరాబాద్ : కాంగ్రెస్ నేతలు గొప్పలకు పోయి సవాళ్లు విసరడం, ఆ తర్వాత తోకముడవడం పరిపాటిగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డబుల్ బెడ్రూం ఇళ్లు లేని చోట బీఆర్ఎస్, ఇందిరమ్మ ఇళ్లు లేని చోట కాంగ్రెస్ ఓట్లు అడగకూడదంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన సవాల్‌పై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ కట్టింది డబ్బా ఇళ్లు కాదని, పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే డబుల్ బెడ్రూం ఇళ్లని ఆయన స్పష్టం చేశారు...

2

## సీసీఎస్ ముందే కీచక పర్వం.. నేపాలీ పోకిరీలకు దేహశుద్ధి!

నడిరోడ్డుపై యువతి చేయిపట్టి లాగిన దుండగులు..

చితకబాదిన స్థానికులు



2

## తెలంగాణలో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం




- వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులు
- నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, కొమురం భీమ్ జిల్లాల్లో వర్షాలు
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లు, మక్కలు

2

## రికార్డుల రారాజు హైదరాబాద్ రియాల్టీ.. ఎకరా భూమి రూ.237 కోట్లు!

- ఆకాశాన్ని తాకిన రాయదుర్గం పాన్ మక్తా ధరలు..
- టీజీఐఐసీ వేలంలో గౌర వెంచర్స్ సరికొత్త రికార్డు



2

## దేశానికే ఆదర్శం.. మన ఫ్యూచర్ సిటీ..!

- ఎఫ్‌సీడీఏ భవనం, స్కిల్ వర్సిటీ పనులను పరిశీలించిన మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు..
- గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం



విజేత, హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' దేశానికే రోల్ మోడల్‌గా నిలవబోతోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి దార్శనికతతో భవిష్యత్ అవసరాలకు అనుగుణం గా దీనికి రూపు రేఖలు దిద్దుతున్నామని స్పష్టం చేశారు. గురు వారం వారు ఫ్యూచర్ సిటీలో పర్యటించారు. శర వేగంగా జరుగుతున్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) ప్రధాన కార్యాలయ భవనంతో పాటు, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనలో స్కిల్ యూనివర్సిటీ గేమ్ ఛేంజర్ కాబోతోందని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం ప్రారంభమైతే అభివృద్ధి పనులకు మరింత వేగం వస్తుందన్నారు. నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యత తగ్గకూడదని, నిర్దేశించిన గడువులోగా ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు వారు కచ్చితమైన దిశానిర్దేశం చేశారు.

## రాజ్యసభకు వెళ్లాలని హైకమాండ్ కోరింది

- సిద్ధరామయ్య

- రాజ్యసభ సీటు ఆఫర్‌ను తాను తిరస్కరించినట్టు తెలిపిన సిద్ధరామయ్య
- జాతీయ రాజకీయాలపై ఆసక్తి లేదని, రాష్ట్రంలోనే కొనసాగుతానని స్పష్టీకరణ
- కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి గురువారం రాజీనామా



విజేత, బెంగుళూరు : కాంగ్రెస్ హైకమాండ్ తనకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసిందని, కానీ తాను దానిని సున్నితంగా తిరస్కరించానని కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సిద్దరామయ్య వెల్లడించారు. తనకు జాతీయ రాజకీయాలపై ఏమాత్రం ఆసక్తి లేదని, ఎమ్మెల్యేగా కొనసాగుతానని తెలిపారు. భవిష్యత్తులోనూ రాష్ట్ర క్రియాశీల రాజకీయాల్లోనే ...

2

# కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చింది : అశ్వినీ వైష్ణవ్

విజేత, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని అన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్ సిటీ రైళ్లను తయారు చేస్తుందని అన్నారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇక్కడ తయారయ్యే రైళ్లను దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయని అన్నారు. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయని అన్నారు. గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రైళ్లను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ రైళ్లలో రీజనరేటివ్ బ్రేకింగ్ ఉంటుందని అన్నారు. రైలు బ్రేకులు వేసినప్పుడు ఉత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే ఆధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నామని అన్నారు.



# తెలంగాణలో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

నయాతెలంగాణ, హైదరాబాద్ : తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో రైతులు పంట నష్టపోయారు. పంట నీటిపాలు కావడంతో రైతులు ఆందోళన చెందారు. నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్ తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని వడ్లు, మక్కలు తడిసి ముద్దయ్యాయి. పలు ప్రాంతాల్లో ధాన్యం నీటిలో కొట్టుకుపోయింది. నిర్మల్ జిల్లా ఖానాపూర్, పెంబి మండలాలు, కొమురంభీమ్ జిల్లా కాగజ్ నగర్, కౌటాల మండలాల్లో అకాల వర్షాలతో ధాన్యం తడిసిముద్దయింది. ఇదిలా ఉండగా, పలు



ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 44 డిగ్రీల మధ్య నమోదయ్యాయి.

# బంగారం కొంటున్నారా?

## - ఈ కోడ్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోండి!

నయాతెలంగాణ, హైదరాబాద్ : బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు హాల్‌మార్క్ చూడటం మనకు అలవాటు. కానీ ఇప్పుడు అంతకంటే ముఖ్యమైనది మరొకటి ఉంది. అదే హెచ్ యూఐడీ (HUID) కోడ్. హాల్‌మార్క్‌తో పాటు ఈ ప్రత్యేక కోడ్‌ను సరిచూసుకోకపోతే, అసలు బంగారం కొంటున్నామనే భరోసా ఉండదు. నకిలీల బారిన పడి నష్టపోయే ప్రమాదం ఉంది. హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ (HUID) అనేది ప్రతి ఆభరణానికి ప్రత్యేకంగా ఇచ్చే 6 అంకెల ఆల్ఫాన్యూమరిక్ కోడ్ (అక్షరాలు, సంఖ్యల కలయిక). దీన్ని నగపై లేజర్‌తో ముద్రిస్తారు. జూలై 1, 2021 నుంచి ప్రతీ హాల్‌మార్క్ ఆభరణంపై మూడు గుర్తులు తప్పనిసరిగా ఉంటున్నాయి. అవి: బీఐఎస్ (BIS) లోగో, బంగారం స్వచ్ఛతను తెలిపే మార్క్ (ఉదా: 22K916), మరియు ఈ హెచ్ యూఐడీ కోడ్. నకిలీ హాల్‌మార్క్ ముద్రలతో మోసాలు జరుగుతున్న నేపథ్యంలో, హెచ్ యూఐడీ కోడ్ అదనపు భద్రతను ఇస్తుంది. ఈ కోడ్ ప్రతి ఆభరణానికి ప్రత్యేకంగా ఉండి, అధికారిక బీఐఎస్ డేటాబేస్‌లో నమోదై ఉంటుంది. దీనివల్ల నకిలీలు తయారుచేయడం కష్టం. ఈ కోడ్ ద్వారా ఆభరణాన్ని ఎవరు తయారు చేశారు, ఎక్కడ హాల్‌మార్క్ చేశారు, దాని స్వచ్ఛత ఎంత వంటి వివరాలు పారదర్శకంగా తెలుసుకోవచ్చు. తక్కువ నాణ్యత గల బంగారం అంటగట్టే మోసాల నుంచి ఇది వినియోగదారులను కాపాడుతుంది.ఆభ



రణంపై BIS లోగో, స్వచ్ఛత గుర్తు పక్కనే ఉన్న 6 అంకెల హెచ్ యూఐడీ కోడ్‌ను గమనించాలి. తర్వాత మీ స్మార్ట్‌ఫోన్‌లో 'BIS Care' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్ ఓపెన్ చేసి, 'Verify HUID' ఆప్షన్‌ను ఎంచుకుని, ఆ కోడ్‌ను ఎంటర్ చేస్తే చాలు. ఆ నగకు సంబంధించిన పూర్తి వివరాలు (నగ రకం, జ్యూయలర్ పేరు, హాల్‌మార్కింగ్ సెంటర్, స్వచ్ఛత) కనిపిస్తాయి. కొనుగోలు చేసేటప్పుడే కాకుండా, బంగారంపై రుణం తీసుకునే సమయంలోనూ ఇది ఉపయోగపడుతుంది. కాబట్టి, ఇకపై బంగారం కొనేటప్పుడు హాల్‌మార్క్‌తో పాటు హెచ్ యూఐడీ కోడ్‌ను తప్పకుండా సరిచూసుకోండి.

# మహారాష్ట్రలో హత్యకు గురైందనుకున్న యువతి...

## మధ్యప్రదేశ్ లో ప్రత్యక్షం!

విజేత, మహారాష్ట్ర : మహారాష్ట్రలోని జలగావ్ లో హత్యకు గురైందని భావించిన 26 ఏళ్ల శివాని అనే యువతి, మధ్యప్రదేశ్‌లో సజీవంగా కనిపించింది. ఆమె హత్య కేసులో అప్పటికే ఆమె తండ్రి, సోదరుడిని పోలీసులు అరెస్ట్ చేయడంతో ఈ ఉదంతం కలకలం రేపింది. బుర్హాన్‌పూర్ ఎస్పీ అశుతోష్ బగ్రీ వెల్లడించిన వివరాల ప్రకారం, మే 1న శివాని, మే 9న అరుణ్ అనే యువకుడు కనిపించడం లేదని వారి కుటుంబ సభ్యులు ఖక్నార్ పోలీస్ స్టేషన్‌లో వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో, మహారాష్ట్రలోని జలగావ్ పోలీసుల పరిధిలో తలలేని, పాక్షికంగా కాలిపోయిన ఓ యువతి మృతదేహం లభ్యమైంది. అది శివానీదేనని నిర్ధారించిన



జలగావ్ పోలీసులు, హత్య కేసు నమోదు చేసి ఆమె తండ్రి బాపురం కల్మేకర్, సోదరుడు అజయ్ కల్మేకర్‌లను అరెస్ట్ చేశారు. అయితే, అనూహ్యంగా శివాని... అరుణ్‌తో కలిసి బుర్హాన్‌పూర్ పోలీసుల ఎదుట హాజరవడంతో ఈ కేసు నాటకీయ మలుపు తిరిగింది. తన తండ్రి, సోదరుడు నిర్దోషులని, వారిని వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేసింది. "ఒకవైపు శివాని హత్య కేసు మహారాష్ట్రలో నమోదైతే, మరోవైపు ఆమె ఇక్కడ సజీవంగా ఉంది. ఇది విరుద్ధమైన పరిస్థితి" అని ఎస్పీ బగ్రీ వ్యాఖ్యానించారు. మృతదేహానికి డీఎన్ఏ పరీక్ష చేయకుండానే పోలీసులు శివానిదిగా నిర్ధారించి, ఆమె కుటుంబ సభ్యులను అరెస్ట్ చేయడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. శివాని బయోమెట్రిక్స్ ద్వారా ఆమె గుర్తింపును నిర్ధారించుకున్నామని, ఈ విషయాన్ని జలగావ్ పోలీసులకు తెలిపి, యువతిని వారికి అప్పగించామని ఎస్పీ తెలిపారు. తదుపరి దర్యాప్తు జలగావ్ పోలీసులు కొనసాగిస్తారని ఆయన స్పష్టం చేశారు.

# రాజ్యసభకు వెళ్లాలని హైకమాండ్ కోరింది

## - సిద్ధరామయ్య

మొదటిపేజీ తరువాయి..

అంతకుముందు, గురువారం మధ్యాహ్నం బెంగళూరులోని లోక్ భవన్‌లో సిద్ధరామయ్య తన రాజీనామా లేఖ అందజేశారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ వ్యక్తిగత పనులపై తన సొంత ఊరైన ఇండోర్‌లో ఉండటంతో, ఆయన అందుబాటులో లేరు. దీంతో గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ప్రభు శంకర్‌కు సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ సమయంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఇతర కేబినెట్ సహచరులు ఆయన వెంట ఉన్నారు. రాజీనామా చేయడానికి ముందు సిద్ధరామయ్య తన నివాసంలో కేబినెట్ మంత్రులకు అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాల మేరకు తాను సీఎం పదవి నుంచి వైదొలగుతున్నానని, తదుపరి ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపడతారని మంత్రులకు తెలియజేశారు. తాను రాజీనామా లేఖను స్వీక



రించానని, దీనిపై గవర్నర్ తుది నిర్ణయం తీసుకుని ఆమోదిస్తారని ప్రత్యేక కార్యదర్శి ప్రభు శంకర్ మీడియాకు తెలిపారు.

# మాట నిలబెట్టుకునే దమ్ముందా?


## పొంగులేటికి కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్!

మొదటిపేజీ తరువాయి..

"20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామన్న మంత్రి.. ఆ మాట మీద నిలబడే దమ్ముందా? శపథాలు చేయడం కాదు.. 20 లక్షల ఇళ్లు కట్టి, గృహప్రవేశాలు చేయించాకే ఓట్లు అడగాలి" అని కేటీఆర్ సవాల్ విసిరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.70 వేలతో అగ్గిపెట్టెల్లాంటి ఇళ్లు కట్టారని, తాము కట్టిన ఒక్కో డబుల్ బెడ్రూం ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానమని ఆయన తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లోనే లక్ష ఇళ్లు నిర్మించిన ఘనత బీఆర్ఎస్‌ది అయితే.. కాంగ్రెస్ నేతలు మాత్రం వీకెండ్ వస్తే పేదల ఇళ్లు కూలగొడుతూ వికృతానందం పొందుతున్నారని మండిపడ్డారు. గత రెండున్నరేళ్లలో నగరంలో ఎన్ని ఇళ్లు కట్టారు? ఎన్ని పడగొట్టారు? అన్నదానిపై శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎన్ని డైవర్షన్ డ్రామాలు ఆడినా.. ఆ పార్టీ చేసిన 420 హామీల మోసాన్ని ప్రజల్లో ఎండగట్టి తీరుతామని ఆయన హెచ్చరించారు.

# రికార్డుల రారాజు హైదరాబాద్ రియాల్టీ..

## ఎకరా భూమి రూ.237 కోట్లు!



మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్ : హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరోసారి తన సత్తా చాటింది. ట్రేడ్ వర్గాల అంచనాలను తలకిందులు చేస్తూ భూమి ధరల్లో సరికొత్త ఆల్-టైమ్ రికార్డు నమోదైంది. టీజీఐఐసీ (TGIIC) తాజాగా నిర్వహించిన భూముల వేలంలో కేవలం ఒక ఎకరం భూమి ఏకంగా రూ.237 కోట్ల ధర పలికి అందరినీ ముక్కున వేలేసుకునేలా చేసింది. రాయదుర్గంలోని పాన్ మక్తా సర్వే నెంబర్ 83/1లో ఉన్న 6 ఎకరాల 29 గుంటల స్థలానికి నిర్వహించిన ఈ వేలానికి ఊహించని స్థాయిలో డిమాండ్ వ్యక్తమైంది. భారీ పోటీ నడుమ ప్రముఖ సంస్థ 'గౌర వెంచర్స్' ఈ ఖరీదైన ల్యాండ్‌ను కైవసం చేసుకుంది.గత ఏడాది అక్టోబర్‌లో ఇదే ప్రాంతంలో ఎకరం ధర రూ.177 కోట్లు పలకగా.. ఈసారి ఆ రికార్డు ముక్కలైపోయింది. నాటి వేలంలో 7 ఎకరాలకు రూ.1,357.59 కోట్ల ఆదాయం రాగా, ప్రస్తుత వేలం రేట్లతో మార్కెట్ వర్గాలు విస్తుపోతున్నాయి. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఐటీ కారిడార్‌కు సమీపంలో ఉండటంతోనే ఈ రేంజ్ ధర పలికినట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఎన్టీఆర్ పెట్టిన భిక్షతోనే కేసీఆర్ నేతయ్యారు.. సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..



తనకు జీవితకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకమని ఉద్ఘాటించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనటీఆర్ ఎంతో కృషి చేశారని, గ్రామాల్లో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి పేదలకు విముక్తి కల్పించారని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే ఎన్టీఆర్ పేరు పెట్టుకుని రాజకీయాల్లో చలామణి అవుతున్న కొందరు నకిలీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సీఎం పరోక్ష చురకలు అంటించారు.

# సీసీఎస్ ముందే కీచక పర్వం..

## నేపాలీ పోకిరీలకు దేహశుద్ధి!

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్ : నగర నడిబొడ్డున.. అందులోనూ నేరస్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే సీసీఎస్ కార్యాలయం ముందే కొందరు పోకిరీలు రెచ్చిపోయారు. ఒంటరిగా వెళ్తున్న ఓ యువతి పట్ల కీచక పర్వానికి తెరతీశారు. బషీర్‌బాగ్ సీసీఎస్ ఆఫీసు ఎదురుగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ యువతిని కొందరు నేపాలీ యువకులు అడ్డగిం చారు. ఆమె చేయి పట్టి లాగుతూ అత్యంత అసభ్యం గా ప్రవర్తించారు. ఊహించని ఈ పరిణామానికి భయపడిన బాధితురాలు కేకలు వేయడంతో స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. యువతిని వేధిస్తున్న నేపాలీలను చుట్టుముట్టి నిర్బంధించారు. నడిరోడ్డుపై మహిళతో అసభ్యంగా ప్రవర్తిస్తారా? అంటూ వారందరికీ దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. నిందితులను స్థానికంగా ఉండే ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పనిచేసే సునీల్, ఉమేష్, లక్ష్మణ్, పురుషోత్తం, రామ్ నేవు పనేలుగా గుర్తించా రు. ఈ ఘటనపై అబిడ్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విజేత
రంగారెడ్డి
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

# నడిచిన కాళ్లను నరికేసిన మృగత్వం

- చేవెళ్ల గడ్డపై కన్నీటి గాయం
- కడియాల కోసం కడతేర్చిన కసాయిలు
- గొంతు కోసి, కాళ్లను నరికి - మానవత్వం సమాజమా.. ఎటుపోతోంది నీ గమ్యం





విజేత, చేవెళ్ల : ఆభరణాల కోసం ఓ మహిళను దారుణంగా హత్య చేసిన సంఘటన చేవెళ్ల మండలంలోని ఈర్లపల్లి సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.మండలంలోని గొల్లపల్లి అనుబంధ గ్రామమైన ధర్మసాగర్‌కు చెందిన ఎరుకుల మైసమ్మ(48)కు ముప్పై ఏళ్ల కిందట వివాహమైంది. అనంతరం కొన్నేళ్లకు ఆమె భర్త చనిపోయాడు. దీంతో కొడుకు సురేశ్‌తో కలిసి ఆమె ధర్మసాగర్‌లోనే ఉంటుంది. కొడుకుకి వివాహం కావటంతో వేర్వేరుగా ఉంటున్నారు. మైసమ్మ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తుంది. మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. బుధవారం మధ్యాహ్నం ఈర్లపల్లి సమీపంలో ఓ మహిళ మృతదేహాన్ని గుర్తించినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిర్మానుష్య ప్రదేశంలోని తీసుకెళ్లిఘటనాస్థలికి వెళ్లి పరిశీలించి మైసమ్మగా నిర్ధారించారు. దుండగులు ఆమెను నిర్మానుష్య ప్రదేశంలోని తీసుకెళ్లి గొంతు కోసి రెండు కాళ్లను నరికి 50 తులాల కడియాలు, చెవి కమ్మలు దోచుకెళ్లారు. తాగిన మైకంలో ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ భూపాల్‌శ్రీధర్ తెలిపారు. దర్యాప్తులో మరిన్ని విషయాలు వెల్లడయ్యే అవకాశాలున్నాయని చెప్పారు.

# రైతును నిండా ముంచిన కాంగ్రెస్ సర్కార్

**- రేవంత్ రెడ్డి అసమర్థ పాలనపై బీఆర్ఎస్ నేత వీరారెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**



విజేత, కుత్బుల్లాపూర్ : సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్ర రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు వీరారెడ్డి నరేంద్ర రెడ్డి మండిపడ్డారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడి మెట్ల 132 డివిజన్ పరిధిలో మీడియా తో మాట్లాడిన ఆయన, ఇటీవల కురిసిన గాలివానల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో భారీగా ధాన్యం తడిసిపోయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా వ్యవహరించడం వల్లే రైతులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. సమయానికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యం సేకరణ చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది వడ్ల బస్తాలు, మొక్కజొన్న బస్తాలు ఐలార్లలో తడిసి ముద్దవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు."రైతు ఎంతో కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి విపత్తుతో పాటు ప్రభుత్వ వైఫల్యం కూడా తోడవడంతో అన్నదాత తీవ్ర నష్టాల్లో కూరుకుపోయాడు. రైతు కడుపు మండుతుంటే ప్రభుత్వం మాత్రం స్పందించకుండా చూస్తోంది" అని నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు.అన్నదాతలను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు తగిన పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు

# రాజేంద్రనగర్ జీహెచ్ఎంసి కార్యాలయంలో కలకలం

**- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి చుట్టూ అవినీతి ఆరోపణలు.. అధికారుల పాత్రపై అనుమానాలు**

విజేత రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ ప్రాంతంలోని జీహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం ప్రస్తుతం తీవ్ర చర్చకు దారి తీస్తోంది. సాధారణంగా కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి, కార్యాలయంలో అసాధారణ ప్రభావం చూపుతున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫైళ్ల కదలిక నుంచి కీలక అనుమతుల వరకు అతని మాటే చివరి నిర్ణయంగా మారిందన్న ప్రచారం స్థానిక వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. స్థానికుల కథనం ప్రకారం, నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు (ఓసీలు) వంటి కీలక ఫైళ్ల వ్యవహారాల్లో ఈ ఉద్యోగి ప్రత్యక్ష ప్రమేయం పెరిగిందని చెబుతున్నారు. కార్యాలయంలో అధికారులకంటే అతనికే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోందని, ఫైళ్లు వేగంగా క్లియర్ కావాలంటే అతని అనుకూలత అవసరమనే అభిప్రాయం బలపడినట్లు సమాచారం.




అధికార వ్యవస్థలో అనధికార ప్రభావం పెంచుకుని కీలక వ్యక్తిగా ఎదిగాడనే ప్రచారం కొనసాగుతోంది.

### ఓసీల మంజూరులో భారీ లావాదేవీల ఆరోపణలు

భవనాలకు ఓసీలు జారీ చేసే ప్రక్రియలో పెద్దఎత్తున డబ్బుల లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో ఫైల్ క్లియరెన్స్ కోసం భారీ మొత్తాలు డిమాండ్ చేస్తున్నారనే చర్చ కార్యాలయ వర్గాల్లో నడుస్తోంది. ఈ వ్యవహారంలో కొంత మొత్తం ఉన్నతాధికారుల వరకు చేరుతోందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. శాతం వారీగా కమిషన్లు పంచుకుంటున్నారనే ఆరోపణలు మరింత సంచలనంగా మారాయి.

### అక్రమ నిర్మాణాలకు రక్షణ?

సర్కిల్ పరిధిలో అనుమతులు లేని నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినా చర్యలు ఆలస్యం అవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొంతమంది బిల్డర్లు, భవన యజమానులతో సన్నిహిత సంబంధాలు పెంచుకుని అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఆస్తుల వ్యవహారం కూడా చర్చనీయాంశం

కొద్ది సంవత్సరాల వ్యవధిలోనే సదరు ఉద్యోగి విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడనే చర్చ స్థానికంగా జోరందుకుంది. అతని పేరుతో పాటు బినామీల పేర్లపై కూడా భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాత్కాలిక ఉద్యోగిగా ప్రారంభమైన వ్యక్తి కోట్ల రూపాయల ఆస్తులు ఎలా సంపాదించాడన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### సమగ్ర విచారణకు డిమాండ్

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)తో పాటు సంబంధిత విభాగాలు పూర్తి స్థాయి విచారణ చేపట్టి నిజానిజాలు వెలికి తీయాలని కోరుతున్నారు. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసి సర్కిల్‌లో జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతున్న అవినీతి వ్యవహారాలపై పారదర్శక దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వికారాబాద్ లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



విజేత,వికారాబాద్ ప్రతినిధి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలు మరువలేనివని సినీ హీరో అభినవ్ సర్దార్ అన్నారు. గురువారం శ్రీ రక్ష కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ హీరో అభినవ్ సర్దార్, పరిగి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య ఎన్టీఆర్ కు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సినీ హీరో అభినవ్ సర్దార్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన చూయించిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదవారిని గుర్తించిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ ను సినీ హీరో అభినవ సర్దార్ లెజెండ్ తో పోల్చారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి పనులను చేపట్టాడని గుర్తు చేశారు. ఎన్టీఆర్ చూయించిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, చిన్నయ్య, నాగప్ప, నర్సిరెడ్డి, శ్రీ రక్షా కన్స్ట్రక్షన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర మహేందర్ గౌడ్ కి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన గౌస్ పాషా



విజేత, ఇబ్రహీంపట్నం : బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ ని గురువారం వారి క్యాంపు కార్యాలయంలో కలిసి అబ్దుల్లాపూర్ మెట్ మండలం మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ గౌస్ పాషా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో బుర్ర లింగం గౌడ్, మందుగుల రమేష్ గౌడ్, కాకి గిరి గౌడ్ పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం ఎసిపి జానకి రెడ్డి, సిఐ రాఘవేందర్ రెడ్డి మహేశ్వరం, సర్పంచ్ మునగపాటి నవీన్





విజేత మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో బక్రీద్ పండుగ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మహేశ్వరం జామా మజీద్ ఇమామ్ సహాబ్ హఫీజ్ సయ్యద్ అహ్మద్ అలీ ముస్లిం మత గురువులు బక్రీద్ పండుగ విశిష్టత గురించి ప్రజలకు తెలియజెప్పారు బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తెలంగాణ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో సిరిసంపదలతో సుఖంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని రైతులు ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు ఈ సందర్భంగా మహేశ్వరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్ జానకి రెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్, పోలీసు సిబ్బంది మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జోరల రమేష్ మహేశ్వరం గ్రామ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు మహేశ్వరం ముస్లిం కమిటీ తరపున అతిథులకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గం అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ సమీర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, మహేశ్వరం ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ ఫరీద్, జామా మజీద్ మౌజన్ సహాబ్ మహమ్మద్ ముష్టాక్ ఖాదిరి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, గ్రామ పెద్దలు సయ్యద్ బషారత్ అలీ, మహమ్మద్ అబ్దుల్ అజీమ్, మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, షేక్ యూనుస్, మహమ్మద్ మజీద్, గ్రామ యువకులు మహమ్మద్ అబ్దుల్ రషీద్ చాన్, మహమ్మద్ అహ్మద్, షేక్ ముజాహిద్, మహమ్మద్ రిజ్వాన్, సయ్యద్ సోహెల్ అలీ, మొహమ్మద్ మోసిన్ ఖాదిరి, మొహమ్మద్ అబ్దుల్ సబీల్,మొహమ్మద్ అబ్దుల్ నవాజ్, మహమ్మద్ మోఇస్ ఖాదిరి, తదితరులు పాల్గొన్నారు.

విజేత వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

## బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

- ప్రజల్లో కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకత..పరిపాలనలో కాంగ్రెస్ విఫలం
- ప్రజా పాలన పేరుతో సర్కారు నియంతృత్వ ధోరణి
- మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- రైతుల పక్షాన మాట్లాడిన ఆర్టీసీ డ్రైవర్ సస్పెన్షన్ దుర్మార్గం
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేత దానవేణి తిరుపతి



విజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు పరిపాలనలో పూర్తిగా విఫలమైందని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత పెరుగుతున్నందున ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన బీఆర్ఎస్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ నేత దానవేణి తిరుపతి జోస్యం చెప్పారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తుందని తీవ్రంగా విమర్శించారు. ధాన్యం కొనుగోలు అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే జగిత్యాల ఆర్టీసీ డ్రైవర్ అశోక్ పై సస్పెన్షన్ విధించడం దారుణమన్నారు. వరిధాన్యం కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ కార్యకర్తలను కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలుగా నియమించుకుని రైతాంగాన్ని విపరీతమైన దోపిడీకి గురిచేస్తుందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టులపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలకు నిరసన..

### - సీతక్క ప్రెస్‌మీట్ బహిష్కరించిన ఏటూరునాగారం జర్నలిస్టులు



విజేత, ఏటూరునాగారం : వార్తలు రాసిన జర్నలిస్టుల ఇళ్లను ముట్టడిస్తాం, వారిపై దాడులు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఏటూరునాగారం జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నేడు జరగనున్న మంత్రి సీతక్క ప్రెస్‌మీట్‌ను బహిష్కరించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టి, జర్నలిస్టుల స్వేచ్ఛను హరించే విధంగా బెదిరింపులు చేయడం తగదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛకు గౌరవం ఇవ్వాలని, జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## కన్నాయిగూడెంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



విజేత, కన్నాయిగూడెం : మండలంలో ముప్పనపల్లి గూరేవుల లక్ష్మీపూర్ గ్రామాల్లో ఈదుగాలో ముస్లింలు బక్రీద్ బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు ఈదుగలో ప్రార్థనలు చేసుకుని ఒకరికి ఒకరు అలా బలే గా సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మత పెద్దలు రియాజుద్దీన్ షాయక్ ఎస్ కే అలీమ్ వలిహేదర్ మహమూద్ లతీఫ్ పాల్గొన్నారు.

## ప్రజా కలెక్టర్ కు ప్రజలు అండ

- కలెక్టరేట్ ప్రక్షాళనను తట్టుకోలేకే దాడి..?
- అవినీతి ముఠా గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- దశాబ్దాల సమస్యల పరిష్కారమే పాపమా?
- కుట్రలను తిప్పికొట్టేందుకు సన్నద్ధమవుతున్న జనగామ ప్రజానీకం




విజేత, జనగామ ప్రతినిధి : జనగామ జిల్లా కలెక్టరేట్ వేదికగా సాగుతున్న అసలుసిసలైన 'ప్రజా పాలన'పై నీలినీడలు కమ్ముకున్నాయి. కలెక్టరేట్‌లో దశాబ్దాలుగా తిష్టవేసిన అవినీతి, అలసత్వానికి చరమగీతం పాడుతూ, సామాన్య ప్రజల గుండెల్లో 'ప్రజా కలెక్టర్'గా నిలిచిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాపై జరుగుతున్న అసత్య ప్రచార దాడి తీవ్ర కలకలం రేపుతోంది. ప్రజల పక్షాన నిలబడి, అక్రమార్కుల ఆటకట్టిస్తున్న ఒక నిజాయితీ గల అధికారిపై ఒక పథకం ప్రకారం ముఠా దాడికి తెగబడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అవినీతి తిష్టను కదిపినందుకేనా**

గత కొన్నేళ్లుగా జనగామ కలెక్టరేట్ కొన్ని విభాగాల్లో అవినీతి, ఫైళ్ల కదలికలో అలసత్వానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. సామాన్యుడు తన సమస్య చెప్పుకోవాలంటే కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఉండేది. అయితే, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇక్కడి చిత్రపటం పూర్తిగా మారిపోయింది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు, సామాన్యుల అర్జీలను ఆయన త్వరితగతిన పరిష్కరిస్తూ ప్రక్షాళన బాట పట్టారు. బ్రోకర్ల వ్యవస్థను, అవినీతి నెట్‌వర్క్‌ను పూర్తిగా తుడిచిపెట్టేలా ఆయన తీసుకున్న నిర్ణయాలు జీర్ణించుకోలేని స్వార్థపరులే ఈ దాడికి ఒడిగట్టారనే ప్రచారం జోరందుకుంది.

**ప్రజలు సన్నద్ధం కావాలి.. కుట్రలను తిప్పికొట్టాలి!**

జనగామ జిల్లాకు ఒక దిక్సూచిలా పనిచేస్తూ, నిరంతరం ప్రజల మన్ననలు పొందుతున్న అధికారికి అండగా నిలవాల్సిన బాధ్యత ఇప్పుడు ఇక్కడి ప్రజలపైనే ఉంది. నిబద్ధతతో పనిచేసే అధికారిని భయభ్రాంతులకు గురిచేసి, మళ్లీ పాత అవినీతి రోజులను తెచ్చుకోవాలని చూస్తున్న ముఠా కుట్రలను ఎండగట్టాల్సిన సమయం ఆసన్నమైంది. జనగామ భవిష్యత్తు కోసం, పారదర్శక పాలన కోసం కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు మద్దతుగా జిల్లా ప్రజలు, మేధావులు, యువత ఏకం కావాలని ప్రజా సంఘాలు పిలుపునిస్తున్నాయి. ఈ అక్రమ శక్తుల ఆటకట్టించేందుకు, ప్రజా కలెక్టర్‌కు మేమున్నామనే నమ్మకం కలిగించేందుకు జనగామ ప్రజానీకం అంతా సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

"సామాన్యుడికి న్యాయం జరుగుతున్న వేళ, అవినీతి సామ్రాజ్యం కూలిపోతుందనే భయంతోనే ఈ ముఠా దాడికి తెగబడింది. దీన్ని జనగామ సమాజం సహించదు."

— పౌర సమాజ ప్రతినిధులు

## తడిసిన వరి మక్కజొన్న లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి..

### - టీఆర్పీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్..



విజేత, మొగుళ్ళపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళపల్లి మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరి, మొక్కజొన్న పంటలు తడిసి రైతులు ఆందోళనలో ఉన్నారు.ఈ పరిస్థితిపై స్పందించిన టీఆర్పీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తడిసిన వరి ధాన్యం మరియు మొక్కజొన్నను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, లారీలు, హమాలీల కొరతతో కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతోందని ఆయన పేర్కొన్నారు.పంటలు వర్షాలకు నష్టపోవడం రైతులకు తీవ్ర ఆర్థిక భారంగా మారిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.రైతుల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని బోనగిరి రాజేష్ తెలిపారు.

## జనగామ జిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్ గా గోపగోని శ్రీధర్ గౌడ్

- సర్పంచులందరూ చైతన్యవంతులై గ్రామాలను అభివృద్ధి పరచాలి
- రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి





విజేత, నర్మెట : తెలంగాణ పంచాయతీ సర్పంచుల సంఘం, తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ లో జరిగిన రాష్ట్ర సర్వసభ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికల కొరకు జనగామ జిల్లా నుండి నర్మెట గ్రామ సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్, ను తెలంగాణ పంచాయతీ సర్పంచుల సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు, చింపుల సత్యనారాయణ రెడ్డి, జనగామ జిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్ గా ఏకగ్రీవంగా నియమించడం జరిగినది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆమోదంతో సర్పంచులుగా ఎన్నికైన గ్రామ సర్పంచులు అందరూ చైతన్యవంతులై గ్రామాలను అభివృద్ధి పరచాలని అన్నారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచుల సంఘం జనగామ జిల్లా కన్వీనర్ గోపగోని శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత మంచి గౌరవమైన బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలియపరుస్తూ తనతో ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన అన్ని జిల్లాల కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ సర్పంచులమందరం సమన్వయంగా పనిచేస్తూ పార్టీలకు అతీతంగా ఏకమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి చట్టబద్ధంగా న్యాయబద్ధంగా మనకు రావలసిన నిధులను పథకాలను ప్రజలకు చేరవేస్తూ మన గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గంతో పాటు జనగామ జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టిప్పర్ లారీ ఢీకొట్టి మహిళ మృతి

### - ఇద్దరికి తీవ్ర గాయాలు



నల్లబెల్లి, విజేత : మండలం పద్మాపురం గ్రామ శివారులో జరిగిన విషాద రోడ్డు ప్రమాదంలో సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈసం సులోచన మృతి చెందగా, ఆమె కుమారుడు రాహుల్, కుమార్తె సుధీక్ష్ణ తీవ్రంగా గాయపడ్డారు. ఉదయం బంధువుల ఇంటికి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన టిప్పర్ లారీ నిర్లక్ష్యంగా ఢీకొట్టింది. గాయపడిన ముగ్గురిని స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సులోచన మధ్యాహ్నం మరణించింది. గాయపడిన ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పాండే టోపానోగా గుర్తించగా, ఫిర్యాదు మేరకు నల్లబెల్లి ఎస్సై ప్రసన్న కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంతులుపల్లి పాఠశాలలో బడిబాట కార్యక్రమం

### - యువత, స్థానిక నాయకులతో ప్రత్యేక సమావేశం



విజేత నల్లబెల్లి : ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం 2026-27 అమలులో భాగం గా నాగరాజుపల్లి గ్రామ పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో యువత మరియు స్థానిక నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాల హెడ్‌మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి ఎరుకల లలిత రఘున ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు ఊటుకూరి కృష్ణతో పాటు స్థానిక లెగసీ యువజన సంఘం నాయకులు పాల్గొన్నా రు.సమావేశంలో హెడ్‌మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు యువత చురుకుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రైవే టు పాఠశాలలపై తల్లిదండ్రుల్లో ఉన్న ఆకర్షణను తగ్గించి, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతు న్న నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు.గ్రామ సర్పంచ్ ఎరుకల లలిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పలు సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఈ విద్యా సంవత్సరంనుంచి విద్యార్థులకు ఉచి త అల్పాహారం అందించడంతో పాటు 14 రకాల వస్తువులతో కూడిన విద్యా కిట్ కూడా పంపి ణీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలోని బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో లెగసీ యువజన సంఘం సభ్యులు ఊటుకూరి విష్ణువర్ధన్, పెండ్లి విష్ణువర్ధన్, ఇంతల పవన్, అభిషేక్, విష్ణువికాస్ తదితరులు పాల్గొన్నారు.



విజేత
కరీంనగర్
కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

# కరీంనగర్ రేకుర్తి ఈద్గాలో ఘనంగా బక్రీద్ ప్రార్థనలు

## - పాల్గొన్న సీపీ గౌష్ ఆలం

- ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ కమిషనర్
- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపు







విజేత కరీంనగర్ : త్యాగానికి, భక్తికి ప్రతీకగా నిలిచే ముస్లింల పవిత్ర పండుగ 'బక్రీద్' (ఈద్-ఉల్-అజ్హా) వేడుకలు కరీంనగర్ నగరంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక రేకుర్తిలోని ప్రధాన ఈద్గా వద్ద గురువారం ఉదయం జరిగిన పవిత్ర ప్రత్యేక ప్రార్థనల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం పాల్గొన్నారు.ఈద్గాకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు ముస్లిం మత పెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ప్రార్థనల అనంతరం సీపీ గౌష్ ఆలం ముస్లిం సోదరులందరికీ ఆలింగనం చేసుకుని, బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ సమాజంలో శాంతి, సోదరభావం, కరుణను మరింత పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. నగరంలో పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ తరపున అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు:**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం , ఈద్గా వద్ద విధుల్లో ఉన్న ట్రైనీ ఐపిఎస్ సోహం సునీల్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రూరల్ ఏసీపీ విజయ కుమార్, కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సీపీ కూడా విధుల్లో ఉన్న సిబ్బందిని అభినందిస్తూ, వారికి పండుగ శుభాకాంక్షలు అందజేశారు. నగరంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు పకడ్బందీగా నిర్వహించిన అధికారులను ఆయన అభినందించారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

# కలెక్టర్ ఆదేశాలు




విజేత కరీంనగర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగే కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ప్రతిబింబించేలా ప్రత్యేక స్టాల్స్ సాంస్కృతిక కార్యక్రమాలు సంక్షేమ పథకాల ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# వరంగల్ కరీంనగర్ రహదారి పనులు వేగవంతం చేయాలి

## - కలెక్టర్ ఆదేశాలు



విజేత కరీంనగర్ ప్రతినిధి : వరంగల్ కరీంనగర్ జాతీయ రహదారి 563 నిర్మాణంలో సమస్యలను పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను ఆర్డీఓను ఆదేశించారు బుధవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్ హెచ్ ఐ ఐ రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో రహదారి నిర్మాణం వేగంగా పూర్తి చేయడానికి ఎదురవుతున్న ఇబ్బందులను ఆమె అడిగి తెలుసుకున్నారు 2026 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# హుజురాబాద్ సర్వసభ్య సమావేశం

# 41 అంశాలకు ఆమోదం



విజేత కరీంనగర్ ప్రతినిధి : హుజురాబాద్ పురపాలక సంఘంలో చైర్పర్సన్ రొంటల సుహాసిని అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో 41 అంశాలకు ఆమోదం తెలిపారు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో జరిగిన ఈ సమావేశంలో కొత్త కౌన్సిల్ హాల్ నిర్మాణానికి రూ 1.50 కోట్లు 30 వార్డుల అభివృద్ధికి రూ 2.50 కోట్ల ప్రతిపాదనలు పంపనున్నారు బక్రీద్ ఏర్పాట్లు సాగింగ్ మిషిన్లు కొనుగోలు వీధిదీపాల మరమ్మత్తులు మంచినీటి లీకేజీ నివారణకు కూడా నిధులు మంజూరు చేశారు.

# కరీంనగర్లో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు

## శాంతి సౌభ్రాతృత్వ సందేశాలు



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లాలోని సాలె నగర్ చింతకుంట ప్రాంతాల్లో ముస్లింలు బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఉదయం 8 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా ఇమాములు బక్రీద్ త్యాగానికి ప్రతీక అని శాంతి సౌభ్రాతృత్వం సేవాభావం గురించి ఇది సందేశాలు అందించారు ప్రార్థనల అనంతరం ప్రజలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు దీంతో

# గాలివానకు నేల కూలిన వృక్షాలు రాకపోకలకు అంతరాయం



విజేత, కరీంనగర్ : కరీంనగర్ జిల్లాలో నిన్న రాత్రి కురిసిన గాలివానకు 44వ డివిజన్ కోదండ రామాలయం సమీపంలో భారీ వృక్షాలు నేలకూలాయి దీంతో ఆ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది సమాచారం అందుకున్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఉదయం ఘటన స్థలాన్ని పరిశీలించి మున్సిపల్ సిబ్బందితో కలిసి రహదారిపై కూలిన చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు

# భర్తను రోకలిబండతో కొట్టి చంపిన భార్య



విజేత కరీంనగర్ : కరీంనగర్ జిల్లా రామడుగు మండలం కొక్కెర కుంటలో వ్యవసాయ భూమిని అమ్ముతున్నాడని ఆగ్రహించిన భార్య కనకమ్మ మద్యం తాగి నిద్రిస్తున్న భర్త రాజయ్య70 ను రోకలి బండతో కొట్టి చంపింది వ్యవసాయంలో నష్టం రావడంతో రాజయ్య తనకున్న భూమిలో ఎకరం అమ్మడానికి సిద్ధమయ్యాడు భార్య ఎంత చెప్పినా వినకపోవడంతో ఈ ఘోరం జరిగింది కనకమ్మ పై పోలీసులు కేసు నమోదు చేశారు

# బిజిగిరి షరీఫ్ లో బక్రీద్ వేడుకలు



విజేత కరీంనగర్ ప్రతినిధి కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం లోని విజిగిరి షరీఫ్ లో ముస్లింలు ఈదుల్ జుహా బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు ఈద్గా వద్ద ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు మౌలానా హస్మీకురాన్ సూక్తులు వినిపిస్తూ త్యాగం సేవాభావం గొప్పతనాన్ని వివరించారు మాంసాన్ని పేదలు బంధుమిత్రులతో పంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు స్థానిక ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు

# జిరాక్స్ షాపులో ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ పట్టణంలోని మంకమ్మ తోటలో సురేష్ అనే యువకుడు జిరాక్స్ షాప్ లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఈ ఘటనతో మృతుడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# ధాన్యం కొనుగోళ్ళలో కాంగ్రెస్ వైఫల్యం

## - బండి సంజయ్ విమర్శలు



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లాలో కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దాన్యం కొనుగోల్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన నిధులు గోనె సంచులు రవాణా హమాలీ కూలీల ఖర్చులన్నీ కేంద్ర ప్రభుత్వమే భరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిగా ఉండి కొనుగోలు జరపడంలో కూడా చేతులెత్తేసిందని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతులు పక్షాన నిలబడి వారికి ధైర్యం నింపేందుకు భారతీయ జనతా పార్టీ రైతు గోస బిజెపి కార్యక్రమం చేపడుతుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# కరీంనగర్ ఏడుగురు ఏఎస్ఐ లకు ఎస్సైలుగా పదోన్నతలు



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న ఏడుగురు ఏ ఎస్ ఐ లకు ఎస్సైలుగా తాత్కాలిక పదోన్నతలు కల్పిస్తూ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఉత్తర్వులు జారీ చేశారు జూన్ 3 సీనియార్టీ జాబితా ఆధారంగా ఈ ప్రమోషన్లు ఇచ్చినట్లు వెల్లడించారు పదోన్నతి పొందిన అధికారులను కరీంనగర్ కమిషనరేట్ రాజన్న సిరిసిల్ల సిద్దిపేట కమిషనరేట్లకు కేటాయించారు అధికారులు 15 రోజుల్లోగా కొత్త విధి స్థలాల్లో హాజరుకావాలని ఆదేశించారు.

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

## కీసర వారి వివాహ వేడుకలో పాల్గొన్న సర్పంచ్ వినోద్



విజేత, ములకలపల్లి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సీతాయిగూడెం పంచాయతీ పంచాయతీ పరిధిలో గల కొమ్ముగూడెం గ్రామంలో కీసరి వెంకటేష్ & అలివేలు ముద్దుల కుమార్తె మౌనిక వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన జగన్నాధపురం సర్పంచ్ కుంజ వినోద్ శ్రావణి దుమ్ముగూడెం మండలం నారాయణరావ్ పేట హెచ్ఎం కుంజ శ్రీనివాస్ రావ్ రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ కుంజా వినోద్





విజేత, ములకలపల్లి : త్యాగానికి, భక్తికి మరియు దానధర్మాలకు ప్రతీకగా ముస్లింలు జరుపుకునే పవిత్రమైన పండుగ బక్రీద్ (ఈద్ ఉల్ అదా) అని జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ కొనియాడారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జగన్నాధపురం ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలిసి ఆయన ఈద్ ముబారక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అల్లాపై ప్రవక్త ఇబ్రహీం చూపిన అచంచలమైన విశ్వాసానికి, అంకితభావానికి ఈ పండుగ నిదర్శనమన్నారు. సమాజంలో ఉన్న పేదరికం, అసమానతలను తొలగించి అందరినీ సమానంగా ఆదరించడమే నిజమైన బక్రీద్ అంతరార్థమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోయం బోడప్ప, మీడియం నారాయణ, రామాచారి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ, కూరం రామకృష్ణ మరియు ముస్లిం మత పెద్ద ఎండి ఉస్మాన్ ఖాన్ పాల్గొన్నారు.

## ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి



విజేత, ములకలపల్లి : పాల్వంచ పెద్దమ్మ గుడి వద్ద జరిగిన ములకలపల్లి మండల కేంద్రం అంబేద్కర్ నగర్ కు చెందిన కాళ్ళ నరసింహారావు కుమార్తె నాగ స్వరూప ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని నూతన వస్త్రాలు అందజేసి ఆశీర్వదించిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి, మరియు ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు శనగపాటి రవి, , 2వ వార్డ్ మెంబర్ దారా రాణి అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, యువజన కాంగ్రెస్ నాయకులు నరి మేకల, పాత్రికేయులు సాక్షి శివ, గంటా వెంకటేశ్వర్లు మరియు గొడ్ల రాజు, కామేష్, మరియు తదితరుల పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు



విజేత, ములకలపల్లి : ములకలపల్లి మండల కేంద్రం లో జరిగిన బక్రీద్ పర్వదిన ప్రార్థనలో పాల్గొన్న భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి మాట్లాడుతూత్యాగానికి, భక్తిప్రపత్తులకు, దైవచింతనకు నిలువెత్తు రూపం బక్రీద్ (ఈద్–ఉల్–జుహా) పండుగ అని ఈ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలియజేశారుమానవతావాదాన్ని చాటిచెప్పే గొప్ప పండుగ బక్రీద్. దేవునిపై అచంచలమైన విశ్వాసాన్ని, సమాజం పట్ల త్యాగనిరతిని ఈ పండుగ మనకు గుర్తుచేస్తుంది. ఉన్నదానిలో లేనివారికి దానం చేస్తూ, అందరి శ్రేయస్సును కోరే ఇస్లాం సంప్రదాయం ఎంతో గొప్పది. ఈ పవిత్ర పండుగ నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, మరియు సోదరభావాన్ని మరింత పెంపొందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్ గారు మైనారిటీ పెద్దలు జబ్బర్ ఖాదర్ బాబా నసిరుద్దీన్ చాంద్ తదితరులు ఉన్నారు

## పంట వ్యర్థాలు కాల్చితే రూ.25 వేల వరకు జరిమానా!

- జీవో నెంబర్ 27ను కఠినంగా అమలు చేస్తాం: మండల వ్యవసాయ అధికారి బి. అరుణ్ బాబు
- వ్యర్థాల దహనంతో భూసారానికి తీవ్ర హాని.. ప్రాణాలకే ప్రమాదం





విజేత, ములకలపల్లి : రైతులు వానకాలం సాగుకు భూములను సిద్ధం చేసే క్రమంలో వరి కొయ్యలను, మొక్కజొన్న చొప్పలను తగులబెట్టవద్దని ములకలపల్లి మండల వ్యవసాయ అధికారి బి. అరుణ్ బాబు విజ్ఞప్తి చేశారు. పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ జారీ చేసిన జీవో నెంబర్ 27ను మండలంలో కఠినంగా అమలు చేస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.రూ.5 వేల నుండి 25 వేల వరకు జరిమానాప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. పంట వ్యర్థాలు లేదా సాధారణ చెత్తను కాల్చితే రూ. 5 వేల జరిమానా విధిస్తారని ఏఓ తెలిపారు. అదేవిధంగా భారీ స్థాయిలో వ్యర్థాలను తగలబెడితే రూ. 25 వేల వరకు జరిమానా వసూలు చేస్తామని స్పష్టం చేశారు. రైతులు ఇలాంటి చట్టవ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.భూసారానికి తీవ్ర నష్టం.. వాయు కాలుష్యంపంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి జరిగే నష్టాన్ని ఆయన వివరించారు. మంటల వల్ల భూమికి మేలు చేసే, పంటకు రక్షణగా నిలిచే ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల భూసారం తగ్గిపోవడమే కాకుండా, విపరీతమైన వాయు కాలుష్యం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ప్రమాదాలను గుర్తుంచుకోవాలి..వేసవికాలంలో పొలాల్లో పెట్టే మంటలు గాలికి వేగంగా వ్యాప్తి చెంది పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టానికి దారితీస్తాయని హెచ్చరించారు. ఇటీవల భూపాలపల్లి జిల్లాలో రైతులు చాకర్ల చంద్రమౌళి, భాగ్యమ్మలు పంట వ్యర్థాలు కాల్చే క్రమంలో ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకుని మృతి చెందిన విషాద ఘటనను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.కలియదున్నితేనే లాభంరైతులు సులభమైన మార్గాల కోసం చూసి నష్టపోవద్దని, పంట వ్యర్థాలను పొలంలోనే కలియదున్నాలని ఏఓ అరుణ్ బాబు కోరారు. వ్యర్థాలు భూమిలో కుళ్లిపోవడం వల్ల సేంద్రీయ కర్బనం పెరిగి భూమి సారవంతమవుతుందని తెలిపారు. దీనివల్ల రసాయన ఎరువుల వాడకం తగ్గి, రైతులకు పెట్టుబడి ఖర్చు కూడా కలిసి వస్తుందని వివరించారు. రైతులంతా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## పేటలో 'కారు'కు డ్రైవర్ ఎవరు..?

- గులాబీ పార్టీలో తీవ్ర అయోమయం..!
- నాయకుడు ఎవరో తెలియక కార్యకర్తల్లో నైరాశ్యం
- వర్గపోరుతో కిటకిటలాడుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు





టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

విజేత, ములకలపల్లి : తెలంగాణ కోనసీమగా పేరుగాంచిన అశ్వారావుపేట నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఒకవైపు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, మరోవైపు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ (గులాబీ పార్టీ) ఇక్కడ పూర్తిగా డీలా పడిపోయింది. నియోజకవర్గంలో పార్టీని నడిపించే నాథుడే కరువవ్వడంతో గులాబీ క్యాడర్ తీవ్ర ఆవేదన చెందుతోంది.

### ఇద్దరు మాజీలు.. ముగ్గురు ఆశావాహులు.. వర్గపోరులో 'కారు'!..

ప్రస్తుతం అశ్వారావుపేట బీఆర్ఎస్ రాజకీయాలు ఇద్దరు మాజీలు, ముగ్గురు ఆశావాహుల చుట్టూ తిరుగుతున్నాయి. నియోజకవర్గంలో పట్టు కోసం సాగుతున్న అంతర్గత వర్గపోరాటంతో కారు పార్టీ కిటకిటలాడిపోతోంది. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాడాలంటూ అధిష్టానం ఎన్నిసార్లు పిలుపునిచ్చినప్పటికీ, ఇక్కడి నాయకులు మాత్రం కేవలం సోషల్ మీడియాకే పరిమితమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి."నేనే పేట ఇన్‌ఛార్జ్‌ని" అని ఒకరు, "నేనే రాష్ట్ర నాయకుడిని" అని మరొకరు సోషల్ మీడియా ద్వారా పరస్పర విరుద్ధ ప్రకటనలు చేసుకుంటూ హడావుడి చేయడమే తప్ప, ప్రజల్లోకి వెళ్లేందుకు ఏ ఒక్కరూ సాహసించడం లేదు. ఈ సోషల్ మీడియా రాజకీయం చూసి సామాన్య కార్యకర్తల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది.

### ఎమ్మెల్యే 'జారే'కు ఎదురునిలవడం కష్టమేనా..?

నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉన్న గులాబీ క్యాడర్ ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రజల్లో ఉంటూ, అభివృద్ధి పనులతో దూసుకుపోతుండటంతో ఆయనను ఢీకొట్టే సరైన నాయకత్వం బీఆర్ఎస్‌లో కనిపించడం లేదు. జారే ఎదురు నిలిచి పోరాడే సత్తా ప్రస్తుత గులాబీ నాయకులకు లేదంటూ స్వయంగా ఆ పార్టీ కార్యకర్తలే బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం.

### అధికార పార్టీ వైపు చూపు...

రాష్ట్రవ్యాప్తంగా మారుతున్న రాజకీయ పరిణామాలు, నియోజకవర్గంలో అధికార పక్షం తీసుకుంటున్న నిర్ణయాలు కార్యకర్తలను ఆకర్షిస్తున్నాయి. ఇన్నేళ్లుగా పార్టీ కోసం రాత్రింబగళ్లు కష్టపడ్డా ఎలాంటి గుర్తింపు లేదని, సరైన నాయకత్వం లేని పార్టీలో ఉండటం వృథా అనే భావనకు క్యాడర్ వచ్చేసింది. దీంతో మెజారిటీ గులాబీ శ్రేణులు ఇప్పుడు అధికార పార్టీ వైపు చూస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఇకనైనా పార్టీ అధిష్టానం స్పందించి అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పార్టీని నడిపించే సరైన 'డ్రైవర్'ను (నాయకుడిని) ప్రకటించాలని క్షేత్రస్థాయి కార్యకర్తలు కోరుకుంటున్నారు. లేనిపక్షంలో నియోజకవర్గంలో గులాబీ పార్టీ ఖాళీ అవ్వడం ఖాయమనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

విజేత
మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు..

- పండుగలను సుఖ : సంతోషాల నడుమ, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి..





విజేత, సంగారెడ్డి ప్రతినిధి : గురువారం 28 మే 2026 బక్రీద్ పండుగను పురస్కరించుకొని, జిల్లా వ్యాప్తంగా అన్ని ఈద్గాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణాలలో హాస్టల్ గడ్డ, నాలసాబ్ గడ్డ, ఇంద్రాకాలనీ, కల్వకుంటా ఈద్గాలను సందర్శించిన జిల్లా ఎస్పీ అక్కడి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగా శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలను సుఖ:సంతోషాల నడుమ, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందని ఎస్పీ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739కు సమాచారం అందించాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

## బక్రీద్ వేడుకల్లో పాల్గొని మైనారిటీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన పులిమామిడి రాజు



విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపెట్టపట్టణ సమీపంలోని ఎంక్కెపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఫారూక్ నివాసంలో ఏర్పాటు చేసిన బక్రీద్ పండుగ వేడుకల్లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని వారి కుటుంబ సభ్యులందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించే గొప్ప పండుగలలో బక్రీద్ ఒకటని అన్నారు.ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో, ఆనందాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని కోరుకున్నారు. పేద ప్రజలకు సహాయం చేయడం బక్రీద్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ప్రతి కుటుంబంలో సంతోషం, ఆరోగ్యం నెలకొనాలని ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా మరోసారి ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వారి మిత్రులు రమేష్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, రహాన్, ఫారూక్, అనిల్, గుణాకర్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### బిఅర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య



విజేత గజ్వేల్ : ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ధాన్యం కొనుగోళ్లను వెంటవెంటనే చేపట్టాలని జగదేవపూర్ మండల బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి ఎండనక వాననక కష్టపడుతున్న రైతులు పండించిన పంట కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయక కండ్ల ముందు నాశనమవుతుండటంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు అని అన్నారు.కొనుగోలు కేంద్రాకు తెచ్చిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రోజుల తరబడి ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభు-zత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నెలల తరబడి ధాన్యాన్ని తరలించకపోవడం సిగ్గు చేటని వాపోయారు,చేతికి అందిన పంట కొనే నాథుడు లేక రైతులు అరిగోస ఎల్లభోస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మండిపడ్డారు,రైతులం అని గర్వంగా చెప్పుకునే రోజులు కాలగర్భంలో కలిసిపోయాయన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతుల పాలిట శాపంగా మారారన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న రోడ్లపై ధాన్యం కుప్పలను కొనుగోలు చర్యలు తీసుకోలేదన్నారు. ఆరుకాలం కష్టం చేసిన రైతుల ధాన్యం అమ్ముకోవడంలో ఇంత జాప్యం ఎందుకని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని గుర్తు చేశారు వద్దు పండించిన రైతులను ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఏమాత్రం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు-చేటు ఉంటే వెంటనే ధాన్యం కొనుగోలు చే-యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏర్గట్ల మండల కేంద్రంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



విజేత, ఏర్గట్ల : ఏర్గట్ల మండల కేంద్రంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో, ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ఈద్గాహ్ మరియు మసీదులకు చేరుకున్న ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేశంలో శాంతి, సామరస్యం నెలకొనాలని ప్రత్యేక దువా చేశారు.పండుగ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి సందడి చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ప్రేమ, సహనం, సోదరభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు.

## బక్రీద్ పర్వదిన పండుగకు శుభాకాంక్షలు తెలియజేసిన చింత సాయినాథ్





విజేత, సంగారెడ్డి ప్రతినిధి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు, యువ ఐకాన్, తెలంగాణ బీఆర్ఎస్ నాయకుడు చింతా సాయినాథ్, సదాశివపేటలోని ఆధునిక ఈద్గా వద్ద ముస్లింలందరికీ ఈద్-ఉల్-అధా శుభాకాంక్షలు తెలిపారు. పండుగల సందర్భంగా సదాశివపేటలో గంగా జామన నాగరికతను ప్రోత్సహించే పని చాలా కాలంగా ఒక సంప్రదాయంగా వస్తోందని ఆయన అన్నారు. దేశ భద్రత, అభివృద్ధి కోసం, ముఖ్యంగా సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రార్థించాలని ఆయన ముస్లింలందరినీ కోరారు. సంగారెడ్డి నియోజకవర్గం నుండి హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. వారి ప్రార్థనలలో సంగారెడ్డి అభివృద్ధి, శ్రేయస్సు కోసం ప్రార్థించాలని వారిని కోరారు.

## ముదిరాజ్ కుల పెద్దలను సన్మానించిన ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్

విజేత గజ్వేల్ : పెద్దమ్మతల్లి మహంకాలమ్మ తల్లి మరియు కనకదుర్గమ్మ తల్లి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ముదిరాజ్ కుల పెద్దలను ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్ శాలువాతో సన్మానించారు.జగదేవపూర్ పట్టణములో నిర్వహించిన పెద్దమ్మతల్లి, మహంకాలమ్మ తల్లి కనకదుర్గమ్మ తల్లి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఘనంగా అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ప్రత్యేక పూజలు వేద మంత్రోత్సరణాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మహోత్తర కార్యాన్ని దిగ్విజయంగా నిర్వహించిన కుల పెద్దలు రాగుల రాజయ్య, కొంపెల్లి కరుణాకర్, రాగుల రాజు, రాగుల బలరాం, కొంపెల్లి కృష్ణ, రాగుల నర్సింలు, రాయరాం చంద్రయ్య, రాగుల బాలనర్సింలు, అరే కనకయ్య ని ఇమ్మడి శివ లక్షి - జహంగీర్ ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## హుజురాబాద్ లో తీవ్ర నీటి కటకట ప్రభుత్వం స్పందించాలి - ఎమ్మెల్యే



విజేత కరీంనగర్ : వేసవి తాకిడితో హుజురాబాద్ పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రమైంది భూగర్భ జలాలు అడుగంటి బోర్లు బావులు ఎండిపోవడంతో పలు కాలనీలకు నీటి సరఫరా నిలిచిపోయింది ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు అధికారులు యుద్ధ ప్రాతిపదకన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్,
కొమురంభీం ఆసిఫాబాద్

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర బీజేపీ నాయకులు... రైతు కంటనీరు.!





విజేత మామడ : బీజేపీ రాష్ట్ర శాసనసభా పక్షనేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్ గురువారం మండల కేంద్రంతో పాటు,పొన్కల్ గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ..లారీల కొరత, గోనె సంచుల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కొనుగోలు కేంద్రాల వద్దే పస్తులు ఉంటూ లారీలు, సంచుల కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. గుక్కెడు మంచినీళ్లు కూడా ఏర్పాటు చేయడం లేదని, డ్రైవర్లు ఒక్కో సంచికి రూ.15 వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అరిగోస పడుతున్నారని, వారు పడుతున్న కష్టాలను చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు. .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మండల కేంద్రంలోని ఓ రైతు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 50 రోజులు గడిచినా ధాన్యం కొనుగోలు చేయడం లేదని కంటతడి పెట్టాడు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాకేష్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రాష్ట్ర బీజేపీ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు


# బక్రీద్ పండుగ సందర్భంగా అన్వర్ హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలిపిన జాలే నర్సింహారెడ్డి





విజేత దేవరకొండ, నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలో పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా ప్రముఖ నాయకులు జాలే నర్సింహారెడ్డి, చందు నాయక్ కలిసి అన్వర్ హుస్సేన్‌కు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, మానవతా విలువలకు, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో మత సామరస్యం, పరస్పర ప్రేమాభిమానాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆనందోత్సాహాలతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని కోరారు అలాగే ఈ పవిత్ర పండుగ సందర్భంగా ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నెలకొనాలని ప్రార్థిస్తూ, బక్రీద్ పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందించే మహత్తర పండుగ అని అన్నారు.ఈ సందర్భంగా అన్వర్ హుస్సేన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు

## వరి ధాన్యం కొనుగోలు సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జి.ఎస్



జయశంకర్, భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలోని ఐ.డి.ఓ.సి లో వరి ధాన్యం కొనుగోలు పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో నీటి పారుదల శాఖ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లతో కలిసి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో పాటు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ శాయంపేట మండలంలోని గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రవాణా సమస్యలు ఉన్నాయని మంత్రి వర్యుల దృష్టికి తీసుకెళ్లారు. రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రి వర్యులను కోరారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా,వేగవంతంగా నిర్వహించాలని సమావేశంలో అధికారులు మరియు ప్రజాప్రతినిధులు చర్చించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ,వరంగల్,జనగామ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వీర దామోదర్ సవర్కర్ జన్మదిన వేడుకలు



విజేత, గణపురం : గణపురం మండలం ఘనంగా వీర దామోదర్ సవర్కర్ జన్మదినం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం జిల్లా యువజన అధికారి భూక్య సంజీవ్,సూపర్డెంట్ బానోతు దేవీలాల్ అధ్యక్షతన గణపురంమండలం గ్రంథాలయంలో విద్యార్థులతో మేరా యువభారత్ ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క జన్మదినం పురస్కరించుకొని దామోదర్ సవర్కర్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాజేందర్ , గ్రామ పార్టీ అధ్యక్షత వార్డ్ మెంబర్ తిక్క సంపత్, వార్డ్ మెంబర్ కొడపాక అనిల్, మండల మైనార్టీ సెల్ నాయకులు ఎండి సైదులు, రజక సంఘం నాయకులు పసునూటి శంకర్, దుడపక దుర్గయ్య, డీలర్ శ్రీనివాస్, సంపత్, చిలువేరు సుధాకర్, కొంపెల్లి సాంబయ్య గ్రంథాలయ సిబ్బంది ఆదిమూల మురళి మేరా యువభారత్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెల్దండ సురేష్, శంకర్ గౌడ్, ఆయనఒక గొప్ప కవి మరియు రచయిత మరియు స్వాతంత్ర సమరయోధుడు ఒక సంఘ సంస్కర్తగా పేరుపొందిన మన ఇండియా ఫ్రీడమ్ ఫైటర్ స్వతంత్రం రావడానికి ఎంతో కృషి చేశాడని కొనియాడుతూ, ఈ యొక్క కార్యక్రమం విద్యార్థిని విద్యార్థులచే అతని చిత్రపటానికి పూలమాల వేయించడం జరిగింది. ఇందులో గెలుపొందిన వారికి బహుమతుల నుచేయడం జరిగింది.

## ఘనంగా ఈద్ అల్ - అదా (బక్రీద్) వేడుకలు



విజేత మామడ : మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు కూడా ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జొన్నలు దళారులకు అమ్మి మోసపోవద్దు... పరిమండల్ గ్రామంలో జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



విజేత మామడ : పిఏసిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని పరిమండల్ గ్రామంలో జొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం జొన్న పంటకు క్వింటల్ కు రూ.3699 మద్దతు ధర అందిస్తుందని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే పంటను విక్రయించుకోవాలని, దళారుల బారిన పడవద్దని పలువురు నాయకులు, అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల లయశ్రీ మల్లేష్, ఉపసర్పంచ్ సంధ్యారాణి రవి, పిఏసిఎస్ డైరెక్టర్లు సంతోష్, మహేందర్, సీఈవో రాజేందర్,ధర్మన్న, సతీష్, జైరాం తండా, జగదాంబ తండా, కిషన్ రావు పేట గ్రామస్థులు,నాయకులు పాల్గొన్నారు

## తల్లాడలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



విజేత తల్లాడ : ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదిన వేడుకలను తల్లాడ మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తల్లాడ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ స్థానికులు వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మతసామరస్యానికి, స్నేహ సంబంధాలకు బక్రీద్ పండగ ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్. ఈసూబ్, అక్బర్, మస్తాన్, బాబు, గాలిబ్, సొందు, బాబా, లాల్ మియా, మెహరాజ్, డాక్టర్ సైదా, జి క్రియ , మున్నా, జానీ, అజీజ్, యాకూబ్ పాషా, ముజిద్ మౌళి సాబ్, చందు పాషా, ముస్తఫా, సలీం, అజీజ్, రఫీ, అలీ, నాగులు మీరా, అన్వర్, జాన్ పాషా, బారల్లి, బాజీ, నిజాముద్దీన్, మదర , దాదా, లాల్మియా, సమీర్ యాకూబ్ పాషా సుభాని, బడే మియా, జానీ,అబ్దుల్ రెహమాన్, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి కన్నాపురం క్లస్టర్‌లో బక్రీద్ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం



విజేత పోలవరం : పోలవరం నియోజకవర్గంలోని మహానాడు కార్యక్రమాల సందర్భంగా కన్నాపురం క్లస్టర్‌లో స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.బక్రీద్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని సిద్దు ఆధ్వర్యంలో ప్రత్యేక కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు.కోయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షుడు పారేపల్లి రామారావు,ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి ,కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు.అనంతరం కన్నాపురం టిడిపి నాయకులు శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరిని ఘనంగా సన్మానించారు.పార్టీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నాయకులు ప్రసంగిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## జీలుగుమిల్లిలో ఘనంగా మహానాడు కార్యక్రమం

### - ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కొవ్వాసు జగదీశ్వరి



విజేత జీలుగుమిల్లి : జీలుగుమిల్లి మండలంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం మరియు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి హాజరయ్యారు.ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.జగదీశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు.మహానాడు కార్యక్రమం విజయవంతం కావడానికి శ్రమించిన నాయకులు, కార్యకర్తలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, మహిళా నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజి సి.ఎం కు ఘన నివాళి




విజేత విశాఖ బ్యూరో : నటరత్న మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత నందమూరి తారకరామారావు జయంతి ని పురస్కరించుకుని విశాఖ కలెక్టరేట్ సమావేస మందిరంలొ గురువారం ఉదయం జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు, కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సమాయత్తమవుతున్న వైసీపీ శ్రేణులు



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : రాబోయే స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని తాడేపల్లిగూడెంలోని గమిని ఫంక్షన్ హాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణం రాజు, నరసాపురం పార్లమెంట్ ఇంచార్జి గూడూరి ఉమాబాల, వైఎస్సార్ సీపీ అధికారిక ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ముఖ్య వక్తలు మాట్లాడు తూ రాబోయే ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ విజయానికి బూత్ లెవల్ ఏజెంట్లు అత్యం త ప్రాముఖ్యమైన పాత్ర పోషించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయానికి ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని, పోలింగ్ రోజున తీసుకోవలసిన జాగ్రత్తలు అనుసరించాల్సిన వ్యూహాత్మక కార్యాచరణపై ఏజెంట్లకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తల నుంచి క్షేత్రస్థాయి పరిస్థితుల ను అడిగి తెలుసుకుంటూ, రాబోయే ఎన్నికల వ్యూహాలపై వారి సలహాలు, సూచనలను స్వీకరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు, అనుబం ధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయసాధనే కూటమి లక్ష్యం - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : పేద ప్రజలకు న్యాయం చేయాలన్న ఎన్టీఆర్ ఆశయ సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం కృష్ణయ్య పాలెంలో గురువారం ఎన్టీఆర్ 103 జయంతిని నిర్వహించారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోపెద్దఎత్తున సంక్షేమం,అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టిందన్నారు. గతంలో జగన్ ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని రక్షించి ప్రగతి బాట పట్టించిన కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండ దండలు అందించాలని కోరారు. కార్యక్ర మంలోఅడపా ప్రసాద్, పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరా వు, వాడపల్లి సుబ్బరాజు, చెరుకూరి సోమశేఖర్, బేతిన గిరి, మద్దిపాటి ధర్మేంద్ర, పసుమర్తి రామ లక్ష్మణ్, బేదపూడి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు రాంబాబు, శనగన రాంబాబు, పిల్ల రాంబాబు, అమెరికా రాజు, ధనరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్..

- **ముఖ్యమంత్రి చంద్రబాబు..**
- **ఉత్సాహభరితంగా రెండో రోజు మహానాడు..**
- **ఎన్టీఆర్ కు భారతరత్న.. మహా నాడులో ఏకగ్రీవ తీర్మానం**
- **ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలనేది ప్రజలందరి డిమాండ్ అని వ్యాఖ్య**
- **తొమ్మిది నెలల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడం ఎన్టీఆర్ కు తప్ప ఎవరికీ సాధ్యం కాలేదన్న చంద్రబాబు**






విజేత, ఏపీ బ్యూరో : చరిత్ర ఉన్నంత వరకు తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలనేది ప్రజలందరి డిమాండ్ అని చెప్పారు. గురువారం రెండో రోజు మహానాడులో చంద్రబాబు మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి, దేశానికి విశేష సేవలు అందించిన ఎన్టీఆర్ కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలని మహానాడులో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగానే మహిళలకు 33 శాతం సీట్ల ప్రకటనను నారా లోకేశ్ చేశారని చంద్రబాబు తెలిపారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనేది టీడీపీ సిద్ధాంతమని,ఎన్టీఆర్ ఇచ్చిన ఆ సిద్ధాంతం శాశ్వతంగా కొనసాగుతుందని చెప్పారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకోవడం ఎన్టీఆర్ కు తప్ప చరిత్రలో మరెవరికీ సాధ్యం కాలేదని అన్నారు. సినీ చరిత్రలో ఎన్టీఆర్ కు ప్రత్యామ్నాయం లేదని, ఆయన చేసిన పాత్రలు మళ్లీ చేయాలంటే ఆయనే మళ్లీ పుట్టాలని వ్యాఖ్యానించారు.ఎన్టీఆర్ అందరికీ ఆరాధ్య దైవం.. బుచ్చయ్య చౌదరితెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు రెండో రోజు ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రసంగిస్తూ దివంగత ఎన్టీఆర్ కు సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. ఎన్టీఆర్ అందరికీ ఆరాధ్య దైవమని ఆయన అన్నారు. పార్టీ గురించి 1982 మార్చి 28న ఆదర్శ్ నగర్ లో ఎన్టీఆర్ ప్రకటన చేశారని చెప్పారు. అప్పుడు ఎన్టీఆర్ వద్దకు పెద్ద పెద్ద వాళ్లు ఎవరూ రాలేదని,కేవలం సామాన్యులు మాత్రమే అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఎండలు, తుపానులను లెక్క చేయకుండా 7 నెలల పాటు యాత్ర చేశారని, తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారని చెప్పారు. అప్పట్లో ఎన్టీఆర్ ఏ సినిమా తీసినా 300 రోజులు ఆడేదని బుచ్చయ్య చౌదరి తెలిపారు. అలాంటి రోజుల్లోనే ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని, ఎన్నో సమస్యలు ఉన్నా నీతివంతమైన పాలన సాగించారని కితాబునిచ్చారు. శ్రీశైలం ప్రాజెక్టును తాగు, సాగునీరు ఇచ్చే విధంగా తెలుగుగంగకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అయితే, మిగులు జలాల పేరుతో తెలుగుగంగను అడ్డుకునేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఎన్టీఆర్ పై రాజశేఖర్ రెడ్డి అవినీతి ఆరోపణలు చేశారని, కానీ, కోర్టుకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను దేశం ఆదర్శంగా తీసుకుందని చెప్పారు. రాష్ట్ర స్థితిని, గతిని మార్చిన గొప్ప నాయకుడు చంద్రబాబు అని బుచ్చయ్య చౌదరి కొనియాడారు. నారా లోకేశ్ గురించి మాట్లాడుతూ,పులి కడుపున పులే పుడుతుందని అన్నారు. పెద్ద పులి సాధువు అయితే చిన్న పులి ఉగ్రనరసింహమని వ్యాఖ్యానించారు. ఉగ్రనరసింహుడి దెబ్బకు గొడ్డలి పార్టీ పారిపోయిందని ఎద్దేవా చేశారు. దేశానికే లోకేశ్ దిక్సూచిగా మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం లోకేశ్ తీవ్రంగా శ్రమిస్తున్నారని కితాబునిచ్చారు. కాంగ్రెస్ ను మట్టికరిపించారనే అక్కసుతో ఎన్టీఆర్ కు భారతరత్న, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డులు ఇవ్వలేదని విమర్శించారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఎన్టీఆర్ కు భారతరత్న వచ్చేలా కృషి చేద్దామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు నాట ప్రభంజ సృష్టించిన ఎన్టీఆర్.. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి..





విజేత, ఏలూరు ప్రతినిధి : తెలుగునాట టిడిపి స్థాపనతో ప్రభంజనం సృష్టించిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రతిఒక్కరికీ ఆదర్శనీయులని, బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కొనియాడారు. ఏలూరులోని 4వ క్లస్టర్ పరిధిలో అమీనా పేట జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద, 10వ క్లస్టర్ పరిధిలో ఉన్న పద్మశాలీల ఫంక్షన్ హాల్ వద్ద మరియు 11వ క్లస్టర్ పరిధిలో చొడిదిబ్బ కమ్యూనిటీ హాల్ పరిధిలో ఏర్పాటు చేసిన హైబ్రిడ్ మహానాడు వేదికపై తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీ రామారావు 103వ జయంతి వేడుకలను గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని పునఃప్రారంభించారు. అలాగే టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భారీ కేక్‌లు కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపనతో ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుదిశలా చాటిచెప్పారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే తాను కూడా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మారడాని రంగారావు, పార్టీ జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉప్పాల జగదీష్ బాబు, జిల్లా క్రిస్టియన్స్ అధ్యక్షులు జుంజు మోసిస్, కార్పొరేటర్ భీమవరపు హేమసుందరి, క్లస్టర్ ఇంచార్జిలు బొరోతు బాలాజీ, ఆర్ ఎన్ ఆర్ నాగేశ్వరరావు, కో క్లస్టర్ ఇంచార్జ్ లు త్రిపర్ణ రాజేష్, జాగాని సంతోషి, సీనియర్ నాయకులు ఇసకపల్లి తాతారావు, గుండాల దుర్గారావు, పలువురు డివిజన్ ఇంచార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గణపవరంలో మహానాడు 2026 సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించి పార్టీ జెండా ఆవిష్కరణ





విజేత గణపవరం గణపవరంలో తెలుగుదేశం పార్టీ వార్షిక పండుగ మహానాడు 2026 మహోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆంధ్రుల అభిమాన ఆరాధ్యుడైన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు . తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, రాబోయే రోజుల్లో ప్రతిపక్ష పార్టీకి స్థానం లేని విధంగా చేస్తారు. ప్రజల పక్షాన పోరాటాలు చేసిన కార్యకర్తలను ఎప్పటికీ తెలుగు దేశం పార్టీ మర్చిపోదని మరోసారి గుర్తు చేశారు. తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు ఆయన ఆశయాల అనుగుణంగా పనిచేస్తున్న నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో లోకేష్ యువశక్తితో తెలుగుదేశం పార్టీ ముందుకు దూసుకుపోతూ అత్యద్భుతమైన ఫలితాలతో ప్రజల మనసులను దోచుకుంటున్నార నీ ప్రత్తిపాటి తెలిపారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాస రావు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాట్రు శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ పెంట్యాల, శేషగిరి రావు ,పెదవల్లి రామయ్య ,రాయపాటి పెదరామయ్య మాలంపాటి లక్ష్మీనారాయణ రావు ,కార్యకర్తలు తెలుగు తమ్ముళ్లు తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు ఇన్చార్జిలు అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు సానుభూతిపరులు పాల్గొని అన్నకి ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# తెలుగు జాతి ఖ్యాతినిప్రపంచానికి ఆత్మగౌరవాన్ని దేశానికి తెలియజెప్పిన మహోన్నత వ్యక్తికి ఘన నివాళి





విజేత మెంటాడ : మండల కేంద్రమైన మెంటాడ మహానాడులో భాగంగా చిర స్మరణీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆ మహనీయుడు చేసిన సేవలను కొనియాడారు. మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ ఆశయాలను, ఆలోచనలను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి జాతి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లి ప్రజలలో ఎంతో అభిమానం సంపాదించి చక్కటి పరిపాలన సాగిస్తున్న చంద్రబాబు నాయుడుకు కార్యకర్తలు అందరి తరపున ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి పార్టీ పరిశీలకు వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి దిశానిర్దేశాలు సూచించారు. మహానాడు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రాయి పిల్లి రవిశంకర్ , సిరిపురం గురు నాయుడు, పల్లె సింహాద్రి, కృష్ణ మూర్తి, శెరకాన రాము నాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు పాశల సరస్వతి, మండల, గ్రామస్థాయి నాయకులు, మహిళలు, కార్యకర్తలు సీనియర్ నాయకులు, మరియు మెంటాడ ట్రాక్టర్ లో ఉన్న 14 గ్రామాల టిడిపి కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

# రామసముద్రం మండలం మినికి, చెంబకూరులలో జరిగిన వర్చు వల్ మహానాడు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే షాజాహాన్ బాషా, అబ్జర్వర్ నెట్యం వెంకటేష్



విజేత రామసముద్రం మండలం 10,9క్లస్టర్ లలో జరిగిన వర్చువల్ మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజాహాన్ బాషా,నెట్యం వెంకటేష్ హాజరయ్యారు, ఎమ్మెల్యే ను బాణా సంచాలు కాలుస్తూ పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా స్వాగతం పలికిన రూపేష్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జి సుధాకర్ రెడ్డి మండల టిడిపి నాయకులు ముందుగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 104 వ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషాను టిడిపి నాయకులు రాజేష్ స్వామి, హోటల్ నారాయణ స్వామి, టిడిపి మహిళా అధ్యక్షురాలు శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఎమ్మెల్యే షాజాహాన్ బాషా మాట్లాడుతూ మినికి గ్రామంలో నిర్వహించిన వర్చువల్ మహానాడు 10వ క్లస్టర్ లో రూపేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, 9వ క్లస్టర్ చెంబకూరు లో టిడిపి సీనియర్ నాయకులు తిప్పన్న అన్ని ఏర్పాట్లు చేసారని వీరికి అభినందనలు తెలుపుతున్నానని,రాబోయే వార్డు మెంబర్ నుండి ఎంపిటీసీ, జడ్పీటీసీ లు కైవసం చేసుకోవాలని ఈ క్లస్టర్ లో మనం కొంచెం వెనుకబడ్డామని ప్రతి నాయకుడు రాత్రి పగలు కష్టపడి పార్టీ ని విజయ పథంలో నడిపించాలని, ఈ మధ్యనే కొందరికి పదవులు కట్టబెట్టామని వారు కూడ పార్టీ కోసం కష్టపడాలని,పార్టీ కోసం కష్టపడ్డా ప్రతి ఒక్క కుటుంబసభ్యుడికి నేనెప్పుడూ వెన్నంటే ఉంటానని మన పార్టీ సిద్ధాంతాలకు లోబడి పనిచేద్దాం మన సమస్యలను మనమే పరిస్కరించుకొందాం వేరే వారికి అవకాశం ఇవ్వకండి.కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం మన పార్టీ కల్పిస్తుందని మీకు నేను అండగాఉంటానని అనంతరం టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో డిజిటల్ స్క్రీన్ లపై కుటుంబసభ్యులతో కలసి వీక్షించారు.రెండు క్లస్టర్ లను ఉదయం మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ వర్చువల్ మహానాడు కు విచ్చేసిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు టిడిపి యువనాయకులు రూపేష్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు తిప్పన్న భోజనాలు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా, నెట్యం వెంకటేష్ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయకుమార్ గౌడ్,కృష్ణం రాజు యాదవ్, పెద్ది రెడ్డి, రూపేష్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, రాజేష్ స్వామి,గుండ్ల పల్లె శివారెడ్డి, మాజీ జడ్పీటీసీ శివశంకర,భూలక్ష్మి ,కాంట్రాక్టర్ మహేష్ రెడ్డి,భువనేశ్వర్ రెడ్డి,మంత్రి, శ్రీనివాస రాజు,కొత్తురు మంజునాథ్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి,గుంతల పేట శంకర,చెంబకూరు క్లస్టర్ లో తిప్పన్న, కోవాకృష్ణ మూర్తి, చలపతి నాయుడు, ఇంజం వెంకటరమణ, రాం మూర్తి,రంగాని వెంకటేష్,వికాస్ స్వామి,లోక రాజు,మైనారిటీ నాయకులు ఇలియాజ్,కల్లోల రమేష్,చాంద్ బాషా, సుధాకర్ రెడ్డి, టేక్ పల్లె రమణ, కైకల కృష్ణ మోహన్,టిడిపి బిసి నాయకులు రెడ్డెప్ప, ఏ. వెంకటరమణ డ్వాక్రా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పైల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు




విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : ఏలేశ్వరం పట్టణంలో మాల కొండయ్య హాస్పిటల్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద దివంగత నేత,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను టిడిపి సీనియర్ నాయకులు పైల సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పైల సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ మహోన్నత వ్యక్తి అని,సినిమా రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో ప్రవేశించి తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయ చరిత్రను తిరగరాసిన వ్యక్తి అని,దేశ రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మాల కొండయ్య, మనుమంతు బాబ్జి,సత్తివాడ వీర్రాజు,బూర్లు సత్తిబాబు,కర్రోతు గణేష్,సామన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో రెండో రోజూ ఘనంగా మహానాడు



విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచన మేరకు లారీ యూనియన్ కళ్యాణ మండపంలో మహానాడు–2026 రెండో రోజు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.క్లస్టర్–3 ఇన్‌చార్జ్ బొదిరెడ్డి గోపి,పట్టణ పార్టీ అధ్యక్షుడు మూది నారాయణస్వామి నాయకత్వంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.వర్చువల్ మహానాడు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ కన్వీనర్లు, కో–కన్వీనర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని మహానాడు కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు,ఎన్టీఆర్ ఆశయాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తీర్మానించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య,మీసాల రాజు,వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు,ఎండగుడి నాగబాబు, కోణాల వెంకటరమణ,గట్టిం పెద్దకాపు,మామిడి లలిత,రాయుడు చిన్నా,వైభోగుల సుబ్బారావు,రాతికింది సతీష్, పతివాడ అఖిలేష్, జుత్తుల శ్రీను, శంఖాని బాబ్జి, నీలి త్రిమూర్తులు, గొడత రాజాబాబు, సేనాపతి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు



విజేత,అమలాపురం ప్రతినిధి : స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను గురువారం పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిస్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణమాట్లాడుతూ తెలుగుజాతి గొప్పదనాన్ని ప్రపంచ నలు మూలలకూ చాటిచెప్పిన మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు కు మనందరం నివాళులర్పించడం గర్వకారణమని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారని, రెండు రూపాయలకే బియ్యం అందించి ప్రతి పేదవారికి అన్నం పెట్టిన మహనీయుడని కొనియాడారు. అదేవిధంగా దళిత జాతి ముద్దుబిడ్డ కీర్తిశేషులు జి.ఎం.సి బాలయోగి ని దేశ అత్యున్నత స్థానమైన లోక్‌సభ స్పీకర్‌గా నిలబెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని పేర్కొన్నారు. చదువుకున్న యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి అసెంబ్లీకి పంపే దూరదృష్టి నందమూరి తారక రామారావు దక్కుతుందని అన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# పాసర్లను కలిసిన దక్షిణామూర్తి



విజేత సింహాచలం : ఇటీవల సింహాచలం ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులుగా నియమింపబడిన బిజేపి సీనియర్ నాయకుడు వేదుల దక్షిణామూర్తి గురువారం అడవివరం మాజీ సర్పంచ్, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు పాసర్ల ప్రసాద్ ను ఆయన స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసారు,ఈ సందర్భంగా దక్షిణామూర్తి ప్రసాదు తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్..



విజేత, ఏలూరు ప్రతినిధి : ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని ఏలూరు జిల్లా ఎఆర్ అదనపు ఎస్పి జి. మునిరాజా కొనియాడారు. నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి నీ పురస్కరించుకుని ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాల యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల పై ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ కీర్తి సజీవం అన్నారు. ఎన్టీఆర్ కేవలం ఒక నటుడు, రాజకీయ నాయకుడు మాత్రమే కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారి ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఎన్టీఆర్ ముఖ్య మంత్రిగా ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు సమాజంలోని పేద, వెనుక బడిన వర్గాల అభ్యున్నతికి ఎంతో తోడ్పడ్డా యని, ఆ పరిపాలనా సంస్కరణలు నేటికీ ఆదర్శ ప్రాయమని కొనియాడారు. సినిమా రంగంలో పౌరాణిక, జానపద, సామాజిక పాత్రలతో ప్రజల హృదయాల్లో దేవుడిగా నిలిచిపోయారని, రాజకీయా ల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే ప్రభంజనం సృష్టించి ప్రజా నాయకుడిగా చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. ఆయన చూపిన ప్రజాసేవా మార్గం భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తి దాయకమని పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఏ ఆర్ ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ ఎస్ ఐ వెంకటేష్, ఏఆర్ సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రెండో రోజు మహానాడు



విజేత విశాఖ బ్యూరో : మహానాడు రెండవ రోజైన గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలోని వివిధ వేదికలను సందర్శించారు. పద్మనాభం, గెద్దపేట, భీమిలి, ఆనంద పురం, జీవీఎంసీ 4 వ వార్డులో వర్చువల్ మహానాడు జరుగుతున్న తీరును సమీక్షించారు,ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న వారి కోసం ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య రూపకాలను తిలకించారు. గెద్దపేట, ఆనందపురం వేదికల వద్ద కార్యకర్తలు, నాయకులకు వడ్డించడానికి సిద్ధం చేస్తున్న వంటకాలను పరిశీలించారు, ఎంతమంది హాజరవుతున్నారు, ఎందరికి భోజన సదుపాయం సిద్ధం చేస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు,ఆనందపురం మండలంలో స్వయంగా భోజనం వడ్డించారు,మహానాడు ప్రధాన వేదికపై ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి వీక్షించారు, సీనియర్ టీడీపీ నాయకులకు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు,పద్మనాభం వేదిక వద్ద మాజీ మంత్రి స్వర్గీయ ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు,వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను పార్టీ వర్కింగ్ అధ్యక్షుడి హోదాలో నారా లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో హర్షం ప్రకటిస్తూ మహిళ నాయకురాళ్లతో గంటా కేక్ కట్ చేయించి తినిపించారు, పద్మనాభం మండలంలో కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, రామరాజు, మొకర అప్పలనాయుడు, , కాళ్ల సత్యనారాయణ, గోపీ రాజు, మజ్జి నందీష్, కురుమిన లీలావతి, గెద్ద ప్రసాద్, భీమిలిలో చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, కనకల అప్పలనాయుడు, ఆనందపురంలో తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, లొడగల వెంకట్రావు, శ్రీకాంత్ రాజు, మీసాల సత్యనారాయణ, బలిరెడ్డి మల్లికార్జునరావు, కోరాడ వైకుంఠం, మహంతి శివాజీ, 4 వ వార్డులో పాసి నరసింగరావు, గరికిన ఎల్లాజీ (కింగ్), పాసి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# "మహానాడు" రెండవ రోజు కార్యక్రమానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



విజేత, మంగళగిరి ప్రతినిధి : మంగళగిరిలోని టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న "మహానాడు" కార్యక్రమం రెండవ రోజు వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరుకానున్న నేపథ్యంలో గుంటూరు జిల్లా పోలీస్ శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ (లా అండ్ ఆర్డర్) ఏ టి వి రవికుమార్ మరియు ఇతర అధికారులతో కలిసి మహానాడు ప్రాంగణాన్ని సందర్శించి భద్రతా, ట్రాఫిక్ మరియు పార్కింగ్ ఏర్పాట్లను సమీక్షించారు. కార్యక్రమ వేదిక, ప్రవేశ ద్వారాలు, నిష్క్రమణ మార్గాలు, వీవీఐపీ రూట్లు, వాహన పార్కింగ్ ప్రాంతాలు, చెకింగ్ పాయింట్ల వద్ద తీసుకున్న భద్రతా చర్యలను పరిశీలించారు.కార్యక్రమ ప్రాంగణంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, గుర్తింపు కార్డులు కలిగిన వారినే అనుమతించాలని, అనుమానాస్పద వ్యక్తులు మరియు వస్తువులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఎస్పీ, అధికారులను ఆదేశించారు. వీవీఐపీ మరియు వీఐపీ రాకపోకల సమయంలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను సిద్ధంగా ఉంచడంతో పాటు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల పర్యవేక్షణను నిరంతరం కొనసాగించాలని, డ్రోన్ కెమెరాల ద్వారా పరిసర ప్రాంతాల్లో గస్తీ నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ట్రాఫిక్ రద్దీ నివారణ కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసి, వాహనాలను కేటాయించిన ప్రాంతాల్లోనే నిలిపేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయాలని సూచించారు. మహానాడు కార్యక్రమం ప్రశాంతంగా మరియు విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి అప్రమత్తతతో పనిచేస్తోందని, ప్రజలు మరియు కార్యకర్తలు పోలీస్ అధికారులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. కార్యక్రమంలో నార్త్ డీఎస్పీ మురలీకృష్ణ, ఎస్బీ డీఎస్పీ అలహరి శ్రీనివాస్ , ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ సంకురయ్య, ఎస్బీ సీఐ–1 మల్లిఖార్జున రావు, మంగళగిరి రూరల్ సీఐ ఏవి బ్రహ్మం , మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ళ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల ప్రతేక శిక్షణా కార్యక్ర మాలలో భాగంగా కిషోరి బాలికలకు శారీరక వ్యాయామం పై అవగాహన సదస్సు....



విజేత, భీమవరం ; భీమవరం రూరల్ కొవ్వాడ అంగ న్వాడీ కేంద్రం నందు కిషోరి బాలికల వేసవి సెలవుల ప్రతేక శిక్షణా కార్యక్ర మాలలో భాగంగా ఈ రోజు కిషోరీ బాలికలకు శారీరక వ్యాయామం ప్రాముఖ్యత గురించి పిల్లలకు వివరిం చడం జరిగింది మరియు పిల్లలతో వ్యాయామాలు కూడా చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భీమవరం ప్రాజెక్టు ఆఫీసర్ అయినటువంటి లక్ష్మి కాంతం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ శారీరక వ్యాయామం చేయడం పట్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ ఇన్స్టిట్యూషనల్ కేర్ బి.నెహెమ్య మరియు సూపర్వైజర్,షాహిదా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# శతాబ్దపు లక్ష్యాలుగా మహానాడు దిశానిర్దేశం

- పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం..
- శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు..



విజేత,అమలాపురం ప్రతినిధి : యువతకు ఉపాధి, స్త్రీ శక్తి పురోగతి వంటి శతాబ్దపు లక్ష్యాలుగా మహానాడు వేదిక దిశ నిర్దేశిందని అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావుఅన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా రెండు రోజుల పాటు నిర్వహించిన 'హైబ్రిడ్ మహానాడు' పండుగ గురువారంతో అత్యంత విజయవంతంగా ముగిసింది. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలతో ప్రారంభమైన ఈ డిజిటల్ మహానాడు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహానాడు నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు తెలుగుదేశం పార్టీ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. సాంకేతికతను జోడించి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1,848 క్లస్టర్లను వేదికతో అనుసంధానం చేయడం ద్వారా లక్షలాది మంది కార్యకర్తలను ఒకే తాటిపైకి తెచ్చామన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సూపర్ సిక్స్ పథకాల అమలు, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ప్రవేశపెట్టిన 20 తీర్మానాలకు మహానాడు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ 2047కు అనుగుణంగా నవ్యాంధ్రను అభివృద్ధి పథంలో నడిపించడానికి, కూటమి ప్రభుత్వాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి మా కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీకి అహర్నిశలు కృషి చేసిన పార్టీ శ్రేణులు సీనియర్లను ఘనంగా సన్మానించారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు



విజేత రామసముద్రం : మండల కేంద్రం, చెంబకూరు, గొల్లపల్లె లలోని ఈద్గా వద్ద గురువారం బక్రీద్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇమామ్ మాట్లాడుతూ.ఇబ్రహీంకు పెళ్లి అయినా చాలా ఏండ్ల వరకు సంతానం కలుగలేదు.ఒక రోజు అల్లాహ్ ను సంతానాన్ని ఇవ్వమని కోరుతాడు అల్లాహ్ కరుణతో ఓకుమారుడు జన్మిస్తాడు అతనికి ఇస్మాయిల్,అని నామకరణం చేస్తాడు చాలా సంవత్సరాల తరువాత జన్మించడంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటాడు ఇబ్రహీంను అల్లాహ్ తమపట్ల ఉన్న విశ్వాసాన్ని పరీక్షిం చదల్చుకున్న అల్లాహ్ వరుసగా మూడు రోజులు అతనికి కలలోకి వస్తాడు తన ముద్దుల కుమారుడు ఇస్మాయిల్ ని బలివ్వాలని సందేశాన్ని కలలో వినిపిస్తాడు ఇబ్రహీం విన్న విషయాలని అతని భార్య,కువూరుడికి తెలియ వేస్తాడు దీంతో అల్లా కోసం తన తండ్రి తీసుకున్న నిర్ణయానికి దైవ భక్తుడైన ఇస్మాయిల్ సంతోషంగా ప్రాణ త్యాగానికి సిద్ధమవుతాడు దీంతో అల్లాహ్ దైవవాణి ద్వారా ఇబ్రహీం ఇది నిన్ను పరీక్షించడానికి మాత్రమే నా పరీక్షలో నీవు గెలిచావు నీకుమారుడికి బదులు ఓ జీవాన్ని (గొర్రె)ను బలివ్వాలని కోరతాడు ఆ రోజు నుంచే ఆనవాయితీగా బక్రీద్ పండుగ రోజు ఖర్బనీగా జంతువును బలి ఇస్తారు అని అన్నారు. బక్రీద్ వేడుకలకు ఎస్సై హృషికేశవ రెడ్డి ఆధ్వర్యంలో ఏ ఎస్సై వరప్రసాద్ పోలీస్ సిబ్బంది ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముత్వల్లి సిరాజ్ బాషా,అన్సర్ బాషా, సర్దార్ బాషా, మస్తాన్, జావెద్, మహ్మద్, వాహిద్, టపాలా మస్తాన్, బాబు సాబ్,పోలీస్ రియాజ్, టీచర్ షరీఫ్,రియాజ్ చాంద్ బాషా మున్వర్ బాషా, నడింపల్లె బాబు ముక్తార్ అహ్మద్, ఇమ్రాన్, షమి, ఇలియాజ్, నిసార్ ఉస్మాన్,మతపెద్దలు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కు ఘన నివాళి





విజేత,భీమవరం; భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మద్దుల రాము ఆధ్వర్యంలో స్థానిక పట్టణ బివి రాజు పార్కు దగ్గర స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు హాజరైన నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ తోటి సీతారామలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నట సౌరభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలందరూ ఘనంగా నిర్వహించుకుంటున్నారని భీమవరం నియోజకవర్గంలోని అన్ని ఎన్టీఆర్ విగ్రహాల వద్ద ఈరోజు పేద ప్రజలకు చీరలు, నిత్యవసరాల ఇతర సామాగ్రి పంపిణీ సేవా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని అన్న ఎన్టీఆర్ ను స్మరించుకుంటూ నియోజకవర్గంలోని 11 క్లస్టర్లో మహానాడు వేడుకలను దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్నామన్నారు. టిడిపి పరిశీలకుడు చెరుకూరి సాయిరాం మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ ఫలాలు భారతదేశ వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు అమలు చేస్తున్నాయని అవే సంక్షేమ పథకాలను నారా చంద్రబాబునాయుడు లోకేష్ పేద ప్రజలందరికీ అందిస్తున్నారని తెలిపారు. ముందుగా టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే నేటి తరానికి కూడా గౌరవం ఉందని ఆయన చెప్పిన మాటలను ఆచరణలోకి తీసుకురావటం వల్ల తెలుగుదేశం పార్టీ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిందని ఆయన చూపిన మార్గంలోనే టిడిపి పయనిస్తుందన్నారు. కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ తెలుగు వారి కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ అని ఆయన చూపిన మార్గంలోనే ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి నియోజకవర్గ పరిశీలకులు చెరుకూరి సాయిరాంతో కలిసి భీమవరం రెండో పట్టణంలోని క్లస్టర్ 7, భీమవరం మండలంలోని క్లస్టర్-10 బేతపూడి మహానాడు సమావేశ వేదిక, క్లస్టర్-11 కొమరాడ రూరల్ బ్యాంక్ వద్ద మహానాడు వేదిక, వీరవాసరం మండలంలోని క్లస్టర్-1 కొనితివాడ, వీరవాసరంలోని క్లస్టర్ -2 మహానాడు వేదికలను సందర్శించారుభీమవరం నియోజకవర్గ క్లస్టర్ -8 క్లస్టర్ కన్వీనర్ పొత్తూరి బాపిరాజు ఆధ్వర్యంలో మహానాడు సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు మెంటే పార్థసారధి కేక్ కట్ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు మెంటే పార్థసారథి ముదునూరి సూర్యనారాయణరాజు మద్దుల రాము చల్లబోయిన గోవింద్ ఎండి షబీనా ఎస్డీ నసీమా బేగం మాదాసు కనకదుర్గ దండు రామరాజు కొల్లిపాకుల దుర్గాప్రసాద్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్లు పామర్తి వెంకటరామయ్య పడమట సోమేశ్వరరావు పొత్తూరి బాపిరాజు ఉప్పులూరి చంద్రశేఖర్ కౌరు పృద్విశంకర్ కాసాని రామాంజనేయులు బొడ్డు మోహన్ జల్లా వెంకటేశ్వరరావు యరకరాజు గోపాలకృష్ణంరాజు పంజా తాతయ్య నాయుడు వీరవల్లి చంద్రశేఖర్ కడలి వాసు అల్లూరి సుబ్రహ్మణ్యరాజు అంగర వెంకటేశ్వరరావు పాల శ్రీరామదాసు గాదిరాజు నారాయణరాజు మెంటే గోపి ఎండి షాబు ఎద్దు ఏసుపాదం నేదునూరి గంగాధర్ తిలక్ మైలబత్తుల ఐజాక్ బాబు పాపోలు ఏడుకొండలు మండల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చెలబోయిన గోవింద కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ కొయ్యలగడ్డ గణపతి కోళ్ల సీతారాం యూనిట్, బూత్, కన్వీనర్లు, కో-కన్వీనర్లు, వార్డ్ గ్రామ, పట్టణ, మండల కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు





విజేత,భీమవరం; తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను గురువారం పశ్చిమగోదావరి జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్వో బి.శివన్నారాయణ రెడ్డి తదితర అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అనిపేర్కొన్నారు.ముఖ్యమంత్రిగా పేదల సంక్షేమానికి అనేక వినూత్న పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలుగు సంస్కృతి, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానుభావుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియా డారు. ప్రజా సేవకు ఆయన చూపిన మార్గం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వరరావు, డిటి ఏం.సన్యాసిరావు, తదితరులు పాల్గొని స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# నిర్మాణంలో ఉన్న కోపల్లె నాలుగు లేన్ల వంతెన పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..





విజేత, కోపల్లె ; కాళ్ళ మండలం కోపల్లెలో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న నాలుగు లేన్ల వంతెన పనులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వంతెన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులను పనుల స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడేలా ప్రభుత్వం చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ వంతెన నిర్మాణం ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా భద్రతా ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. అధికారులు వంతెన నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక వివరాలు, ప్రస్తుత పనుల పురోగతి, మిగిలిన పనుల వివరాలను కలెక్టర్‌కు వివరించారు. పనులు నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఆర్ అండ్ బి అధికారి అడబాల శ్రీనివాసరావు, గుత్తేదారు అర్జునరాజు, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

# ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన






విజేత, సత్తుపల్లి : బక్రీద్ సందర్భంగా స్థానిక మేరాజ్ మస్జిద్ సత్తుపల్లి వెంగళరావు నగర్ కాలనీ కి చెందిన ముస్లిం యూత్ సభ్యులు ముస్లింల ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. భారతదేశంలో ఏ విధంగానైతే నెమలిని జాతీయ జంతువుగా ప్రకటించారో అదేవిధంగా ఆవును జాతీయ జంతువుగా ప్రకటించి దేశంలో ఆవులను కాపాడాలని ఈ సందర్భంగా తెలియజేశారు.గోరక్షణ పేరు తో అమాయకులపై జరిగే జరుగుతున్న దాడులను నివారించాలని, విదేశాలకు గోమాంసం ఎగుమతి చేసి కోట్లు దంటుకుంటున్న కంపెనీలను నిషేదించాలని, ముఖ్యంగా ఆవులను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వెంగళరావు నగర్ విరాట్ నగర్, జలగం నగర్ ద్వారకాపురి కాలనీ, గాంధీ నగర్ లకు చెందిన ముస్లింలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా



విజేత, కరీంనగర్ : రాజన్న సిరిసిల్ల జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం వెల్దిపు రం గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ గ్రా మ శాఖ అధ్యక్షుడు గొల్ల కమిటీ శంకర్ సోషల్ మీడియా కన్వీనర్ సుధ గోని రవీందర్ కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కరీంనగర్ లో వైద్యులు లేని క్రిటికల్ కేర్




విజేత కరీంనగర్ : కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ని క్రిటికల్ కేర్ యూనిటు లో వైద్యులు లేకపోవడంతో రోగులు ప్రైవేట్ ఆస్పత్రిల వైపు వెళ్ళవలసి వస్తుంది అత్యవసర పరిస్థితుల్లో వచ్చే వారికి సకాలంలో వైద్యమందక ఇబ్బందులు పడుతున్నారని బాధితులు వాపోతున్నారు స్పెషలిస్ట్ డాక్టర్లు సిబ్బంది కొరతతో క్రిటికల్ కేర్ సేవలు అప్పులు చేసి ప్రవేట్ వెళ్లవలసి వస్తుందని ఆవేద వ్యక్తం చేస్తున్నారు వెంటనే వైద్యులను నియమించి క్రిటికల్ యూనిట్ ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# ప్రమాదకరంగా మారిన సైడ్ వాల్ కూలిన బ్రిడ్జి

## - ఏమరుపాటుగా ఉంటే అంతే సంగతి



విజేత, చొప్పదండి : చొప్పదండి–ధర్మారం రాష్ట్ర రహదారిపై మర్లవాడ వద్ద ఉన్న ఎన్ఎస్ఆర్ఎస్పీ కెనాల్ బ్రిడ్జి సైడ్ వాల్ కూలి ప్రమాదకరంగామారింది.వాహనదారులు ఏమాత్రం ఆదమరిచినా నేరుగా కాలువలో పడే ప్రమాదం పొంచి ఉంది.మంచిర్యాల,లక్షెట్టిపేట, వెల్లటూర్,ధర్మారం,ధర్మపురి మండలాల నుంచి కరీంనగర్ వైపు వెళ్లే వారు ఈ మార్గం గుండానే ప్రయాణిస్తుంటారు.రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతున్న ఈ రహదారిపై బ్రిడ్జి సైడ్ వాల్ కూలిపోవడంతో పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.ఎలాంటి ప్రమాదాలు జరుగకముందే సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై ఉన్న బ్రిడ్జి పక్కన హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి, సైడ్ వాల్ నిర్మించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

# విశాఖ పశ్చిమలో పండుగలా మహానాడు





విజేత గోపాలపట్నం : విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో 'మహానాడు 2026' రెండో రోజు వేడుకలు, తెలుగుజాతి ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి ఉత్సవాలతో కలిసి అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి, గోపాలపట్నంలోని నియోజకవర్గ ప్రధాన కార్యాలయంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 12 క్లస్టర్ల పరిధిలో మహానాడు తొ పాటు ఎన్టీఆర్ జయంతి వేడుకలను శ్రేణులు మిన్నంటేలా నిర్వహించాయి,ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) యువనేత పెతకంశెట్టి మౌర్య సింహ ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి మరియు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**12 క్లస్టర్లలో 'వర్చువల్ మహానాడు' రెండో రోజు ప్రత్యక్ష ప్రసారం :**

మంగళగిరి కేంద్ర కార్యాలయం నుండి రెండో రోజు కొనసాగిన మహానాడు ప్రధాన తీర్మానాలు, పార్టీ అధినేత, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు యువనేత నారా లోకేష్ ప్రసంగాలను నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్ల ద్వారా కార్యకర్తలు, నాయకులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు,ప్రభుత్వ విప్ గణబాబు, మౌర్య సింహ వివిధ క్లస్టర్ల వేదికలను సందర్శించి కార్యకర్తలను ఉత్సాహపరిచారు,ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గణబాబు మరియు యువనేత మౌర్య సింహ మాట్లాడుతూ:"తెలుగువారికి అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చిన యుగపురుషుడు నందమూరి తారకరామారావు ఆయన ఆశయాల సాధన కోసమే తెలుగుదేశం పార్టీ నిరంతరం శ్రమిస్తోంది. సాంకేతికతను అందిపుచ్చుకుని ఈసారి విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో 12 క్లస్టర్ల పరిధిలో డిజిటల్ పద్ధతిలో 'వర్చువల్ మహానాడు' నిర్వహించడం విశేషం అన్నారు,ప్రతి కార్యకర్తను ఈ మహానాడులో భాగస్వాములను చేయడం సంతోషంగా ఉందని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు, ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు,ఈ రెండో రోజు ముగింపు మహానాడు కార్యక్రమాల్లో నియోజకవర్గం పరిశీలికులు K.సుబ్బారావు నియోజకవర్గ పరిధిలోని వివిధ వార్డుల కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, మహిళా నేతలు, తెలుగు యువత, తెలుగు నాడు విద్యార్థి విభాగం (TNTSO) ప్రతినిధులు మరియు 12 క్లస్టర్ల పరిధిలోని వేలాది మంది పార్టీ శ్రేణులు, అభిమానులు, తెలుగు తమ్ముళ్ళు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తెలుగుదేశం పుట్టుకతో రాజకీయ, సామాజిక విప్లవానికి బీజం : ప్రత్తిపాటి

- **ఎన్టీఆర్ చేతిచలవ, చంద్రబాబు నాయకత్వ పోరాటపటిమే టీడీపీని ధృడపరిచింది**
- **యంగ్ లీడర్ లోకేశ్ నిర్ణయం జాతీయ రాజకీయాలకే మార్గదర్శిగా నిలుస్తుంది**
- **పార్టీలో మహిళల ప్రాతినిధ్యం పెరిగితే రాష్ట్రానికి, ప్రజలకే మేలు**
- **ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
- **ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాలు, మహానాడులో పాల్గొన్న ప్రత్తిపాటి**





విజేత చిలకలూరిపేట ; తెలుగుదేశం పుట్టుకతో భారత రాజకీయ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం ప్రారంభమైందని, సామాజిక, రాజకీయ విప్లవానికి బీజం పడిందని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. టీడీపీని లేకుండా చేస్తామని విర్రవీగిన వారే నేడు లేకుండా పోయారన్నారు. ఎన్టీఆర్ జయంతి, మహానాడు రెండోరోజు సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం నియోజకవర్గవ్యాప్తంగా జరిగిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.తొలుత పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ప్రత్తిపాటి, తర్వాత చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాలు, పట్టణ పరిధిలోని టీడీపీ క్లస్టర్లను పరిశీలించి, అటెండెన్స్ ను పరిశీలించారు. సీనియర్ నాయకులతో మాట్లాడి, మహానాడు నిర్వహణ తీరు, ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం మహానాడులో పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. నాదెండ్ల లింగారావుపాలెం, సందెపూడి, సాతులూరు గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించి, పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. చివరగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహానాడు లో ముగింపు వేడుకలలో మహిళలు తెలుగుదేశం పార్టీ పాటలకు నృత్యాలు చేసి ఆనంద్ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.ఎన్టీఆర్ చేతిచలవ, చంద్రబాబు నాయకత్వబలం, పోరాటపటిమే పార్టీని ధృడపరిచిందిపార్టీని ఎంత అణచివేయాలని ప్రయత్నిస్తే అంతగా పైకి లేచిందని, అందుకు కారణం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతి చలవ, చంద్రబాబు నాయకత్వ, పోరాట పటిమేనని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆయన పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని, దానివల్లే పార్టీ ఎన్నో ఉత్థానపతనాలు చూసిందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, పార్టీ తట్టుకొని ఒక ధృడమైన రాజకీయ శిఖరంలా నిలిచిందన్నారు.లోకేశ్ నిర్ణయం..జాతీయ రాజకీయాలకే దిక్సూచిపార్టీలో 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్న మంత్రి లోకేశ్ నిర్ణయం, ఆ దిశగా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషిని ప్రతి ఒక్కరూ అభినందించి తీరాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. లోకేశ్ నిర్ణయాన్ని భవిష్యత్ లో జాతీయ రాజకీయపార్టీలు అనుసరిస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో సీట్ల కేటాయింపులో కూడా మహిళలకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. మహిళల నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు మంచి ఫలితాలే అందిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. మూడురోజుల మహానాడు పండగను దేశ ఆర్ధిక భద్రతా దృష్ట్యా, రెండు రోజులకు కుదించి, అదికూడా హైబ్రిడ్ మోడ్ లో నిర్వహిస్తున్నామని, ప్రత్యక్ష మహానాడు కంటే దీనికే ప్రజల నుంచి ఎక్కువ స్పందన వచ్చిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పేర్కొన్నారు.ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నేడు (29న) నిర్వహించే ఉచిత మెగా కంటి వైద్య శివిరాన్ని కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో ప్రారంభమయ్యే కంటి వైద్య శిబిరం సాయంత్రం వరకు జరుగుతుందన్నారు. శిబిరానికి వచ్చే వారిని పరిశీలించి, అవసరమైనవారికి వెంటనే శస్త్రచికిత్సలు కూడా చేస్తారని ఆయన చెప్పారు. శిబిరానికి వచ్చేవారికి భోజనం కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఎండల తీవ్రత దృష్ట్యా వృద్ధులకు ప్రత్యేక వైద్యసేవలు ఏర్పాటుచేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మాజీ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, క్లస్టర్ ఇంచార్జీలు మద్దిబోయిన శివ, కందుల రమణ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, గంగా శ్రీనివాసరావు, గంజి శ్రీనివాసరావు, కోడె హనుమంతరావు, జయ ప్రసాద్, మద్దినేని శివరామకృష్ణ, మరియు టీడీపీ ముఖ్య నాయకులు, వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ , పట్టణ, మండల నాయకులు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.